కర్నూలు । నంద్యాల
వార్త
26 మార్చి 2023 ఆదివారం పేజీలు 4

# నేడే సంగమేశ్వర పర్యటనకు ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ రాక..

**- పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ, జేసీ**



**నంద్యాల, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ సర్ సంఘ ఛాలక్ ఈనెల 26వ తేదిన సంగమేశ్వర క్షేత్ర పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జేసి నిశాంతిలు అధికారులను అదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని విసి కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ పర్యటనపై సమీక్ష నిర్వహించారు. నేడు గోకవరం, సంగమేశ్వరం గ్రామాల్లో పర్యటించనున్నారని ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసకోవాలని అదేశించారు. కాన్వాయ్ వెంట 10మంచి కండీషన్ గల వాహనాలు ఏర్పాటు చేయాలని జిల్లా రవాణా అధికారులను అదేశించారు. ఆయన పర్యటనలో తీర్థప్రసాదాలు, అల్పాహారం, భోజనం, తదితర ఆహార పదార్థాలను ఫుడ్‌సేఫ్టి అధికారులు తనిఖీలు చేయాలని అదేశించారు. వైద్య నిపుణులను అత్యవసర మందులను అందుబాటులో ఉంచి 108 అంబులెన్స్‌లు కూడ సిద్దంగా ఉంచుకోవాలన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ పర్యటించే ప్రదేశాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని డిపిఓను అదేశించారు. సంగమేశ్వరం వద్ద తాత్కాలిక టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. సంగమేశ్వర ఆలయంలో సాంప్రదాయాలను అనుసరించి స్వామివార్ల దర్శనాలను శాశ్వతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్దం చేసుకోవాలని అధికారులను అదేశించారు. కార్యక్రమంలో డిఆర్వో పుల్లయ్య, డిఎంఅండ్‌హెచ్ డా.వెంకటరమణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహార్, జిజిహెచ్ సూపరింటెండెంట్ ప్రసాద్‌రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వేలం పాటలో వేలకోలాలు..!

- పేరుకే బహిరంగ వేలాలు
- పాతవారికి పలుకుబడి ఉన్నవారికే పగ్గాలు...
- చోద్యం చూసిన అధికారులు

• వివరాలు 2లో



**మీది తెనాలి, మాది తెనాలి అంటూ కుమ్మకైన వ్యాపారస్థులు, అధికారులు అధోని మున్సిపల్ మార్కెట్లను టెండర్ల ద్వారా దక్కించుకొని పురపాలక సంఘానికి గండికొట్టారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం జరగాల్సిన వేలం పాట ఓవర్గం కనుసైగల్లో జరగడం విడ్డూరమంటూ ప్రత్యక్షంగా చూసిన వారు, పాల్గొన్న వారు అధికారుల వైఖరి పట్ల ముక్కున వేలేసుకున్నారు.**



ఆదోని, మార్చి 25, ప్రభాతవార్త: శనివారం ఆదోని మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో జరిగిన ఝన్సీలక్ష్మిబాయి మార్కెట్ ఎద్దుల, గొర్రెల సంత మార్కెట్ బహిరంగ వేలంలో జెఎల్‌బి మార్కెట్ రూ.71 లక్షలకు, పెద్ద కబేలా ఎద్దుల సంతను రూ.17.80 లక్షలకు, చిన్నకమేల గొర్రెల సంత రూ.5.90 లక్షల వరకు వేలం పాట జరిగింది. ఏప్రిల్ 1వ తేది నుంచి గొర్రెల సంతను బైపాస్‌రోడ్డులో గల దుర్గా రైస్‌మిల్ వెనుకల మార్చాలని మున్సిపల్ కమిషనర్ అదేశించారు. నిజానికి పట్టణంలో ట్రాఫిక్ సమస్య వల్ల గత సంవత్సరమే మార్కెట్‌ను మార్చాలని టెండర్ల గజిట్‌లో ఉండి ఆ మేరకు టెండర్లు దక్కించుకున్నా అధికారులు, గుత్తేదారులు కుమ్మకై ప్రజలను సంవత్సరకాలంగా మార్కెట్లు మార్చకుండా ఇబ్బందులకు గురిచేశారు. కోవిడ్‌కు ముందు కోటిపైన పలికిన మార్కెట్‌లను దృష్టిలో వుంచుకొని ఈసంవత్సరం ప్లేసులు మారినా జేఎల్‌బి కోటి వరకు పశువుల సంత రూ.25 లక్షల వరకు, గొర్రెల సంత రూ.10 లక్షల వరకు వేలం పాట జరుగుతుందని ప్రజల్లో, ప్రజాసంఘాలు, రాజకీయ విశ్లేషకులు బహిరంగ చర్చలు జరుపుకున్నారు. ఈమేరకు అధికారులు కూడ నాలుగు రోజుల ముందు సర్కార్‌వారి పాట పలికినా అందరు కుమ్మకై ఏవరు నోరు మెదపలేదు తగ్గిస్తేనే మేం వేలం పాట పాడతామని మొండికేసి కూర్చున్నారు. చేసేది ఏమిలేక అధికారులు వేలం పాట వాయిదా వేసి శనివారం రోజు సర్కారీవారి పాటను పై నుంచి కిందికి తగ్గించారు. వేలం పాట పోటాపోటీగా ముందుకు వచ్చిన వేలం పాట దారులు మున్సిపల్‌మార్కెట్‌లో గత మూడు సంవత్సరాలుగా పాతవారికి పలుకుబడి ఉన్నవారికే ఎలా దక్కుతూన్నాయో ఈ ఏడాది కూడ వారికే దక్కడం గమనార్హం. కొత్తవారు మార్కెట్లు దక్కించుకోవాలని ఎంత ప్రయత్నించినా దక్కనివ్వలేదని వ్యాపారస్థులు కొంతమంది వాపోయారు. అయితే మార్కెట్‌వేలం పాల్గొనేందుకు అనేక మంది వ్యాపారస్థులు అసక్తి చూపించి పోటాపోటిగా దరావత్తు కట్టి టెండర్లలో పాల్గొన్నా వేలం పాటలో మాత్రం పాతవారి పలుకుబడి ఉన్నవారి గొంతుమాత్రమే లేవడం ఏమిటని అందరు చర్చించుకుంటున్నారు.

# వైయస్ఆర్ ఆసరా కింద జిల్లాలో రూ.166.96 కోట్లు జమ..!



**నంద్యాల, మార్చి 25, ప్రభాతవార్త:** వైయస్ఆర్ ఆసరా పథకం కింద మూడవ విడత డిఆర్‌డిఏ మెప్మా పరిధిలోని 25,936 స్వయం సహాయ సంఘాలకు రూ.166.96 కోట్లు జమ చేశామంటూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏలూరు జిల్లా దెందులూరు బహిరంగసభలో అసరా పథకాన్ని మహిళలకు అందజేశారు. విడియోకాన్ఫరెన్స్ ద్వారా నంద్యాల జిలా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, రాష్ట్ర హస్తకళల డైరెక్టరు సునీత అమృత్‌రాజ్, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డితో పాటు పలువురు అధికారులు లైవ్‌లో తిలకించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మూడవ విడత రుణమాఫీ కింద ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 3044 స్వయం సహాక సంఘాలకు రూ.20.89 కోట్లు, బనగానపల్లెలో 4282 సంఘాలకు, రూ.28.29 కోట్లు, డోన్‌లో 3029 సంఘాలకు రూ.17.81 కోట్లు, నందికోట్కూరులో 4072 సంఘాలకు రూ.27.29 కోట్లు, నంద్యాల్లో 2001 సంఘాలకు రూ.13.95 కోట్లు, పాణ్యంలో 1346 సంఘాలకు రూ.63.94 కోట్లు, శ్రీశైలంలో3277 సంఘాలకు రూ.21.45 కోట్లు కలిపి 2,09,692 మంది మహిళా లబ్దిదారుల ఖాతాల్లో రూ.136.10 కోట్లు జమచేశామ న్నారు. మహిళలు ఆర్థిక స్వాలంబన ప్రధాన లక్ష్యంతో స్వయం ఉపాధి వైపు అడుగులు వేసేలా ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఆర్థికసహాయాన్ని మహిళలందరు సది వ్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళా సభ్యులకు మెగా చెక్‌ను అందజేశారు.

# మద్దిలేటిస్వామికి రూ.10.35లక్షల ఆదాయం

**బేతంచెర్ల, మార్చి25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివార్లలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి రూ.10,35,592ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ బి.సీతారామ చంద్రుడులు శనివారం తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలన్ని కిక్కిరిసిపోయాయి. అనంతరం వివిధ సేవల రూపంలో వసతి గదుల అద్దెల రూపంలో భక్తులు స్వామివారికి ఈ మొత్తాన్ని చెల్లించినట్లు వారు తెలిపారు. ఇందులో తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామానికి చెందిన ధారెడ్డి గోపాల్‌రెడ్డి, రామ లక్ష్మమ్మ దంపతులు స్వామి వారి ఆలయ పునర్నిర్మాణం కోసం రూ.1,00,116లు విరాళంగా ఇచ్చినట్లు వారు తెలిపారు. కోవిడ్-19 నిబంధనల ప్రకారం భక్తులు స్వామివారి దర్శనానికి రావాలని ఈవో సూచించారు.





## తెలుగుగంగ ఆయకట్టు..

# రైతుల్లో అయోమయం..!

**: ఏప్రిల్ 15 వరకే సాగునీరు ఇస్తామన్న ప్రభుత్వం..**

**బండిఆత్మకూరు, మార్చి 25, ప్రభాతవార్త:** రబీ పంటల సాగు రైతులకు ఏప్రిల్ చివరికి వరకు నీరు అందితే కానీ.. పంట పండుతాయోలేదోనని రైతులు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. తెలుగుగంగ కాల్వ కింద రబీలో సాగుచేసేందుకు ప్రభుత్వం ఏప్రిల్ 15 వరకే సాగునీరు అందిస్తామని అధికారులు, నాయకులు తెలిపారు. దీంతో పంటలు చేతికి వచ్చే సమయానికి రెండు మూడు తడులు తడిపితే కానీ పంట చేతికి వచ్చేసూచనలున్నాయి. మే మొదటి వారం వరకు సాగునీరు ఇవ్వకుంటే పంటలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు అందోళన చెందుతున్నారు. మండలంలోని 12 గ్రామాలకు చెందిన వేల మంది రైతులు నష్టపోయే ప్రమాదం పొంచివుందని మే మొదటి వారం వరకు సాగునీరు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు రైతుల సాగునీటి అవసరాలు దృష్టిలో వుంచుకొని సాగునీరు ఇవ్వాలన్నారు. గత ఏడాది 18 కిలోమీటర్ల పొడువునా కాల్వపనులు చేస్తున్నామని నీరు ఇవ్వలేదని ఈసారి కూడ సాగునీరు ఇవ్వకపోతే అధిక సంఖ్యలో చిన్న, సన్నకారు, కౌలు రైతులు పంటలను సాగుచేస్తున్నారు. సాగునీరు ఇవ్వకపోతే పంటలు తీవ్రంగా నష్టపోతామని అధిక అప్పులతో చావే శరణ్యమనే చిన్న, సన్నాకారు, కౌలు రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక ఎకరానికి రూ.35 వేల నుంచి 40 వేల రూపాయల పెట్టుబడి ఖర్చువస్తుందన్నారు. వెలుగోడు రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామార్థ్యం 16 టిఎంసిలు కాగ, ప్రస్తుతం 4.55 టిఎంసిలు నిల్వ ఉందని వీటిని అధికారులు జాగ్రత్తగా నీటిని వాడుకుంటే మే మొదటి వారం వరకు సాగునీరు ఇవ్వవచ్చని రైతులు, మేధావి వర్గం అంటుంది. ఫోర్తు సబ్ డివిజన్ 10 నుంచి 19 బ్లాకుల వరకు నీరు ఎక్కువ అవసరం లేదని పంటలు వరిపంటలు కోత దశలో ఉందని కొన్ని చోట్ల పొట్టదశలో ఉన్నాయని నీరు వృదా అవుతుందోమోనని రైతుల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికార యంత్రాంగం, ఉన్ననీటిని సద్వినియోగం చేసేలా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు. మండలంలోని సంతజూటూరు, పెద్దదేవులాపురం, చిన్నదేవులాపురం, లింగాపురం, జిసిపాలెం, నారాయణపురం, బండిఆత్మకూరు రైతులు జిల్లా కలెక్టరును ఏఒక్క ఎకరా నష్టపోకుండా రైతులను అదుకోవాలని వారు కోరారు.

# వైయస్సార్ ఆసరాతో రూ.141.26 కోట్ల లబ్ది

**: మహిళా సాధికారతకు పెద్ద పీట - జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు**



**కర్నూలు, మార్చి 25, ప్రభాతవార్త :** వైయస్సార్ ఆసరా మూడవ విడత లో జిల్లాలో 25,507 మహిళా సంఘాలలోని 2,46,807 మంది సభ్యులకు రూ.141.26 కోట్ల లబ్ది చేకూరిందని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో వైఎస్సార్ ఆసరా మూడవ విడత కార్యక్రమాన్ని ఏలూరు జిల్లా దెందులూరు నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని కర్నూలు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కోడుమూరు శాసన సభ్యులు డా.జె.సుధాకర్ తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు.. వైఎస్ఆర్ ఆసరా మూడవ విడతకు సంబంధించి డీఆర్డీఏ ద్వారా 17,316 మహిళా సంఘాలలోని 1,73,228 మందికి రూ.90.83 కోట్లు, పట్టణ ప్రాంతాల్లోని మెప్మా ద్వారా 8191 సంఘాలకు చెందిన 75,379 మందికి రూ.50. 43 కోట్లు మహిళల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయడం చేసిందన్నారు. వైఎస్సార్ ఆసరా ద్వారా మహిళలు ఆర్థికంగా ఎవరి మీద ఆధారపడకుండా స్వయం ఉపాధిని కల్పించుకుని వారి కుటుంబాలను పోషించుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక సాధికారత తో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాలుగు వాయిదా ల్లో రుణాలను తిరిగి చెల్లిస్తామని ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటి వరకు మూడు విడతలుగా మహిళల రుణ మొత్తాలను తిరిగి వారి ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వం అక్కచెల్లెమ్మలకు అండగా నిలిచిందన్నారు. కోడుమూరు శాసనసభ్యులు డాక్టర్ జె. సుధాకర్ మాట్లాడుతూ కరోనా లాంటి కష్టకాలంలో కూడా ప్రభుత్వానికి రావలసిన ఆదాయం రాని పరిస్థితిలో కూడా దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కోడుమూరు శాసన సభ్యులు జె.సుధాకర్ చేతుల మీదుగా డిఆర్డిఎ సంబంధించి రూ.90కోట్ల 83 లక్షలు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థకు సంబంధించిన రూ.50.44కోట్ల మెగా చెక్కును మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి వెంకట సుబ్బయ్య, ఎపిడి శ్రీధర్ రావు, ఎల్డిఎం వెంకట నారాయణ, సిబ్బంది, మెప్మా పిడి నాగ శివ లీల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఈ నెల 27న స్పందన..

**కర్నూలు, మార్చి 25, ప్రభాతవార్త :** ఈ నెల 27 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో ఖిస్పందనఖి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా స్పందన కార్యక్రమం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించండి : జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు



**కర్నూలు, మార్చి 25, ప్రభాతవార్త :** సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధనకు సంబంధించిన 8 అభివృద్ధి అంశాలపై నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అందులో భాగంగా 10 నుండి 19 ఏళ్ల బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే ఈ అంశంపై 91 శాతం లక్ష్యం సాధించామని, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు పాఠశాలలకు వెళ్లని బాలికలకు కూడా రక్తహీనత పరీక్షలు నిర్వహించి, నివారణకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోందని, మిగిలిన శాతం కూడా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారి హేమలతను ఆదేశించారు. అలాగే గర్భవతులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించడంలోనూ లక్ష్యాలు సాధించాలని, ఇందు కోసం వైద్య, మహిళా శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వయసుకు తగ్గ బరువు, ఎత్తు తక్కువగా ఉన్న పిల్లలపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్కూల్ డ్రాప్ ఔట్స్ విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం, విద్యుత్, తాగు నీరు వంటి మౌలిక వసతుల ఏర్పాటు, బాలికలకు టాయ్ లెట్ల ఏర్పాటుపై వివరాలతో తనకు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ డీఈఓ రంగారెడ్డిని ఆదేశించారు. సమావేశంలో సిపిఓ అప్పలకొండ, ఎస్ఎస్ఎ పిఓ వేణుగోపాల్, డిఎంహెచ్ఓ రామగిడ్డయ్య, ఐసిడిఎస్ పిడి ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్న హుండి.. ఆదాయం రూ.2.70 కోట్లు



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి25, ప్రభాతవార్త** శ్రీశైలభ్రమరాంబా మల్లికార్జున స్వామి, అమ్మవార్ల ఉభయ దేవాలయాల హుండిల లెకి ్కంపు శనివారంనాడు శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న ఆద్వర్యంలో లెక్కింపును నిర్వహించడం జరిగింది. ఈక్రమంలోనే దేవస్థానానికి రూ.2,70,51,419/-ల నగదు రాబడిగా లబించింది. ఈ హుండి ఆదాయాన్ని భక్తులు గత 9 రోజులలో సమర్పించడం జరిగింది. అదే విధంగా యుఎస్ఏ డాలర్లు-995, సౌదిరియాల్స్ 2, న్యూజిలాండ్ డాలర్లు-30. మొదలైన విదేశి కరెన్సి కూడా ఈ హుండి లెక్కింపులో లబించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చెపట్టడం జరిగింది. ఈ హుండిల లెక్కింపులో, అన్ని విభాగాల అదికారులు, సిబ్బంది, మరియు శివసేవకులు పాల్గోన్నారు.

# ఇంటర్‌పరీక్షల్లో 12 మంది విద్యార్థులు డీబార్

**- 1473 మంది విద్యార్థులు గైర్హాజరు**

**నంద్యాల విద్య, మార్చి 25, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల్లో శనివారం 12 మంది విద్యార్థులు డీబార్ కాగ, 1473 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు. జిల్లాలోని 124 పరీక్ష కేంద్రాల్లో జనరల్ ఒకేషనల్ విద్యార్థులు 37,485 మంది ధరఖాస్తు చేసుకోగా, 36,012 మంది హాజరయ్యారు. జిల్లాలోని యర్రగుంట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 5 మంది, దేవనకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 4, ఆళ్లగడ్డ ప్రజ్ఞ జూనియర్ కళాశాలలో ఒకరు, బేతంచెర్ల మోడల్‌స్కూల్ జూనియర్ కళాశాలలో ఇద్దరు విద్యార్థులు మాస్‌కాపీయింగ్, మాల్‌ప్రాక్టిస్‌కు పాల్పడడంతో డీబార్‌చేసినట్లు తెలిపారు. ఆర్ఐఓ 5, డివిఇఓలు 10, హెచ్‌పిసి 5, డిఇసి 5, ఫ్లయింగ్‌స్క్వాడ్ 27, సిట్టింగ్‌స్క్వాడ్ 12, కస్టోడియన్ అధికారులు 29 పరీక్షా కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు. నంద్యాల జిల్లాలో 13,611 మంది విద్యార్థులు పరీక్షకు ధరఖాస్తు చేసుకోగా 12,908 మంది హాజరయ్యారని 703 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు డివిఇఓ సునీత తెలిపారు.

## శ్రీశైలందేవస్థానం చెంచుల దుఖాణాల్లో..

# బినామీలు తిష్టా...!

**: దేవస్థానం ఆలోచనకు చెంచులు తూట్లు..!**



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి25, ప్రభాతవార్త** ఆదిమజాతి చెంచు గిరిజనుల అభ్యున్నతికి, ఉపాదికి, శ్రీశైలందేవస్థానం పెద్ద పీటేసింది. ఈక్రమంలోనే చెంచుల అబివృద్దిని కాంక్షిస్తూ దేవస్థానంలో ప్రత్యేకంగా చెంచుల కోరకు 30 దుఖాణాలను నిర్మించి జీవోనోపాది చూపిస్తూ చెంచులకు గత ఏడాది జూన్14 వ తేదిన శ్రీశైలం నియోజకవర్గం ఏమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి చేతుల మీదుగా డిప్ప సిస్టమ్ ద్వారా దుఖాణాలను కేటాయించడం జరిగింది. మరో విధంగా కూడా చెంచులను అదుకునే విధంగా దేవస్థానంకు చెల్లించే నెలసరి బాడుగ కూడా తక్కువగా చెల్లించే విధంగా అవకాశం కల్పించింది. దేవస్థానం ఇచ్చిన అవకాశంను ఉపయేగించుకోని ఆర్థికంగా బలపడేందుకు చెంచులు ప్రయత్నం చేయకుండా ఎకదాటిగా దేవదాయశాఖ, దేవస్థానం ఆలోచనకు తూట్లు పొడచి చెంచులు వారికి కేటాయించిన దుఖాణాల్లో వ్యాపారం చెసుకోకుండా లక్షల్లో బినామీలు అశాచూపేసరికి ఎట్టకేలకు బినామీలకు దుఖాణాలను కట్టబేట్టి చెంచులు చేతులు దూలిపేసుకున్నట్లు వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలోనే బినామీలు చెంచులకు లక్షల్లో నగదును ముట్టచెప్పి బినామీలకే ఇక ఏండ్ల తరబడి వ్యాపారం నిర్వహించుకునేటట్లు లిఖీత పూర్వకంగా ఒప్పదం కుదుర్చుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. సోమ్ము ఒకరిది, సోకు మరోకరిది అన్నచందంగా శ్రీశైలదేవస్థానం లోని లలీతాంబిక వ్యాపార సముదాయం లోని చెంచుల దుఖాణాలు నడుస్తున్నట్లు క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది. మరో కోసమేరుపు ఏమిటంటే విజయ వాడకు చెందిన పలువురు వ్యాపారులు శ్రీశైలం లోని చెంచులకు లక్షాలాది రూపాయలను ముట్టజేప్పి దుఖాణాలను తీసుకోని బినామి దుఖాణాదారులగా వా ్యపారాలను నిర్వహించడం చర్చానీయాంశంగా మారింది. ఈ విషయంపై చెంచుల దుఖా ణాలు బినామీలా గుప్పేట్లోకి చేరాయన్నా సంగతి కూడా దేవస్థానం అదికారులకు తెలిసినప్పటికి మిన్నకుండి పోవడలో అంతర్యం ఏమిట్టన్నది ప్రశ్నార్దక ంగా మారింది. చెంచుల దుఖాణాల్లో బినామీలుగా తిష్టవేసిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు..? చెంచులు స్వతంగా దుఖాణాల్లో వ్యాపారం చేసుకోనప్పుడు దేవస్థానం ఎందుకు కేటాయించినట్లు..? దేవస్థానం అదికారులకు బినామీల ద్వార చాపక్రింద నీరులా రోక్కం ఏమైన ముట్టుతుందా..? ఈ బినామీలపై దేవస్థానం చర్యలకు పూనుకుంటుందా..? కంచే చేను మేసిన చందంగా మారిన చెంచుల వైకరిపై చర్యలకు ఉపక్రమిస్తుందా..? అన్న ప్రశ్నలకు సమాదానం వేచిచూడాల్సి ఉంది. ఈ బినామిదుఖాణాల విషయంపై శ్రీశైలందేవస్థానం ఈఓ లవన్నను చరవాణి ద్వారా వివరణ కోరేందుకు ప్రభాతవార్త ప్రయత్నించగా ఆయన

# స్కూటర్‌ను ఢీకొన్న కారు

**- ఒకరు మృతి..ఇద్దరికి గాయాలు**
**- కేసు నమోదు చేసిన పోలీసులు**



చిలకలడోణ(మంత్రాలయం), మార్చి 25, ప్రభాతవార్త: నియోజకవర కేంద్రమైన మంత్రాలయం పోలిస్ స్టేషన్ పరిధిలోని చిలకలడోణ గ్రామ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు మంత్రాలయం ఎస్ఐ వేణు గోపాల్‌రాజు విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు కోసిగి మండలం ఐరన్‌గల్ గ్రామానికి చెందిన పద్మశాలి జంబన్న(38) వారి భార్య ఊరు అయిన పెద్దకడబూరులో నివాసం ఉంటున్నాడు. తన సొంతపని నిమిత్తం పెద్దకడబూరు నుండి స్కూటర్‌పై మంత్రాలయం వెళుతుండగా చిలకలడోణ గ్రామ సమీపంలో వెనుకనుండి కారు అతివేగంగా వచ్చి ఒక్కసారిగా స్కూటర్‌ను ఢీకొట్టింది.

2లో

# వేలం పాటలో వేలకోలాలు..!

**తరువాయి..** వీళ్ళ వేలం పాటలు జరుగుతున్న సమయంలోనే కాంట్రాక్టరు అక్కడే చర్చ జరుపుకుని సిండికెట్‌గా మారారు. మున్సిపాలిటి అదాయానికి శరామాములే అనే విధంగా గండికొట్టారు. కాగ వేలం దారులు ధరావత్తు కట్టివారు మాత్రమే పాల్గొనేది పోయి సంబంధం లేని కొందరు ఖద్దరు నాయకుల కనుసన్నల్లో జరగడమేంటి అని పాల్గొన్నవారు విస్తుపోయే పరిస్థితి పురపాలక సంఘ ప్రాంతంలో తీవ్రచర్చనీయాంశంగా మారింది. చేజికిచ్చున్నవారు కొంతమేరకు నగదు చేతులు మార్చుకున్నట్లు సమాచారం. వేలం పాట జరుగుతుండగానే పాలకవర్గానికి చెందిన ముఖ్యనేతల ఫోన్లు రావడంతో వేలం పాటలో పాల్గొన్న మరికొందరు మూగబోయే పరిస్థితికి వచ్చింది. ముందుగా ముఖ్యనేతలు నిర్ణయించిన వారికి మిగతా వేలం పాటదారులు కూడ మద్దతు పలికారు. డిపాజిట్ చేసిన వారితో పాటు బయటి వ్యక్తులు కూడ వేలం పాటలో ప్రవేశించి ఇతర వేలం పాటదారులకు అటంకం కలిగిస్తునా ్న మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకోకుండా ప్రేక్షకపాత్రలో చోద్యం చూశారు. దీనిపై కొందరు వేలం పాట దారులు లోలోపలే అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసి ఈమాత్రం దానికి బహిరంగ వేలం పాట అంటూ బిరుదులెందుకు పెట్టారు. వేలం పాటల్లో వేలకోలాలు అడుతున్నారని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ఈకార ్యక్రమంలో అసిస్టెంటు కమిషనరు అనుపమ, రెవిన్యూ అఫీసర్ అస్లాం బాష, రెవినూ ఇన్స్‌సెక ్టరు సూరిబాబు,లవకుమార్, శ్రీనివాసులు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## స్కూటర్‌ను ఢీకొన్న కారు

కారు పల్టీలు పడి ఈ వ్యక్తిపై పడడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు.కారులో ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలైనట్లు వెల్లడించారు.సమాచారం తెలుసుకున్న ఎస్ఐ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.జంబన్న మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్పష్టం చేశారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలియజేశారు.

## జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



**బేతంచెర్ల,మార్చి25,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా వాల్మీకులు ఎస్టీ జాబితాలో చేర్చాలని జరుపుతున్న పోరాటాలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో వాల్మీకులను ఎస్టీ జాబితా చేర్చే తీర్మానాన్ని అసెంబ్లీ తీర్మానిస్తూ కేంద్ర ప్రభుత్వానికి పంపడాన్ని హర్షిస్తూ శనివారం స్థానిక వైసీపీ కార్యాలయం నందు మండలంలోని వాల్మీకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ,ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరుగుతుందన్నారు.ఎలాగోలా కేంద్రాన్ని ఒప్పించి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తుందన్నారు.పేదల కోసం అనుక్షణం పరితపించే ప్రభుత్వాన్ని దృష్టిలో పెట్టుకుని రాబోయే ఎన్నికల్లో జగనన్నను సీఎం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు రాముడు,నాగరాజు,మసి రామనాయుడు,పలువురు వాల్మీకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం

**కోడుమూరు,మార్చి 25, ప్రభాతవార్త ః** బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు బోయ కులస్థులు ఎంతో కాలం నుంచి పోరాటాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పోరాటాలపై ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చేందుకు ముందుకు రావడం హర్షించతగ్గ విషయమని చెప్పాలి. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీలో బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు తీర్మానం చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ధీర్ఘకాలికంగా బోయలు చేస్తున్న పోరాటాలకు వైకాపా ప్రభుత్వం చొరవతో నేడు బోయలకు న్యాయం జరిగిందని కోడుమూరు మండల బోయ కులస్థులు ముఖ్యమంత్రి జగనన్నకు కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర జగనన్న చిత్రపటానికి వైకాపా శ్రేణులు,బోయ కులస్థులు క్షీరాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వైకాపా నాయకులు వాల్మీకి సోదరులు ఎం.ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల్లో వాల్మీకులకు ఇచ్చిన హామీని నేడు నిలబెట్టుకున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం చేసిన తీర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే వాల్మీకుల ఎస్టీ జాబితా బిల్ ఆమోదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకుల సోదరులు గోరంట్ల సర్పంచ్ బాలక్రిష ్ణ,ముదుములగుర్తి మల్లేష్,కోడుమూరు బలరాం,వర్కూరు అయ్యప్ప,వెంకటగిరి రామగిడ్డయ్య,సుంకన్న,మహేష్,మధు,చంటి,సుంకన్న,వెంకటస్వామిలు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేఖ విధానాలను వ్యతిరేఖిద్దాం

- గోనెగండ్లకు చేరిన జీపు జాత




**గోనెగండ్ల మార్చి 25 ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోటర్ కార్యక వ్యతిరేఖ విధానాలను వ్యతిరేకించి రవాణారంగాన్ని కాపాడుకుందామని ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్,కార్యదర్శి రియాజ్,సీఐటీయూ జిల్లా నాయకులు రామాంజినేయులు అన్నారు.శనివారం ఆటో వర్కర్స్ యూనియన్ చేపట్టిన జీపుజాత గోనెగండ్లకు చేరింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోటర్ యార్ట్ బిల్లును అనేక రాష్ట్రలలో వ్యతిరేకిస్తున్నప్పటికి మాన రాష్ట్రంలో సీఎం జగన్ మాత్రం ఆఘమేల మీద జీవో 21 పేరుతో అమలు చేస్తు రావాణ రంగంపై అధిక పెనాల్టీని విధిస్తున్నారని వారు అన్నారు.దీంతో రవాణ రంగంలో ఉన్న ఆటో,కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఢీలీలో ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యలో ఏప్రిల్ 5 జరుగుతున్న ఛలో డీల్లీ కార్యక్రమానికి హజరుకావాలని కోరారు.రవాణ రంగానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి, పీఎఫ్,ఈఎస్ఐ,ప్రమాదబీమా కల్పించాలి,50ఏళ్లు దాటిన ప్రతి డ్రైవర్‌కు రూ.5000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాముడు,కృష్ణ,బాబుల్,ఈరన్న, నరసింహులు, వీరన్నగౌడ్,ఆది,రంగ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి

- ఎంఈవో సోమశేఖర్



**బేతంచెర్ల,మార్చి25,ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదల అభ్యున్నతి కోసం పేద పిల్లల విద్య కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పాఠశాలలను,పథకాలను విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో సోమశేఖర్ కోరారు.శనివారం మండల పరిధిలోని గోర్లగుట్ట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్స వ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం పోషకాహారం అందించడంలో భాగంగా గోరుముద్ద,రాగిజావా వంటి పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.పేద విద్యార్థుల విద్యకు ఎలాంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశ్యంతో దేశంలో ఎక్కడాలేని విధంగా అమ్మఒడి పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు.వీటన్నింటిని ఉపయోగించుకుని గ్రామాల్లోని విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ఉన్నత చదువులు చదివేలా తీర్చిదిద్దుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శివకుమార్ స్వామి,ఉపాధ్యాయులు,గ్రామస్తులు,అధిక సంఖ్యలో విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తాత్కాలిక హుండీ లెక్కింపు

- రూ.29,038 ఆదాయం



**గడివేముల, మార్చి25, ప్రభాతవార్త ;** గడివేములలో వెలిసిన శ్రీ మూల పెద్దమ్మతల్లి జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీని శనివారం నాడు పర్యవేక్షణ అధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షనలో ఆలయ ఈఓ మోహన్, ఆలయ చైర్మన్ చిన్నన్న సమక్షంలో లెక్కించారు. గత సంవత్సరం తో పోలిస్తే ప్రస్తుత సంవత్సరం తాత్కాలిక హుండీ ఆదాయం రూ.29,038 ఆదాయం పెరిగిందన్నారు. గతేడాది రూ.1,44,858 ఆదాయం రాగా, ఈ సంవత్సరం రూ.1,73,896 ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆలయ ఈఓ మోహన్, ఆలయ చైర్మన్ చిన్నన్న, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్‌కు గడివేముల మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక



**గడివేముల, మార్చి25, ప్రభాతవార్త ;** స్థానిక మోడల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న జి.సురేంద్ర ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికయ్యాడని శనివారం నాడు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ మాట్లాడుతూ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన సురేంద్రకు సంవత్సరానికి రూ.12 వేలు చొప్పున ఇంటర్ సెకండ్ ఇయర్ వరకు రూ.48 వేల వరకు అందించబడుతుందన్నారు. ఎన్ఎంఎంఎస్‌కు ఎంపిక కావడానికి సహకరించిన ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు అని తెలిపారు.

# గోనెగండ్ల నడివీదుల్లో కుక్కల వీరంగం

- ఆసుపత్రి లెక్కల ప్రకారం మండలంలో 60 రోజుల్లో 200 మందిపై కుక్కల దాడి
- అనాధికారికంగా 60రోజుల్లో 350పై దాడి



(ఫైల్)



(ఫైల్)



**గోనెగండ్ల మార్చి 25 ప్రభాతవార్త :** గోనెగండ్ల మండల పరిధిలోని పలు గ్రామాల్లోని వీదుల్లో గతకొన్ని రోజులుగా వీది కుక్కలు వీరంగం చేస్తున్నాయి.దీంతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు కుక్కల నుంచి మమ్ములను కాపాడండి మహాప్రబో అంటు పంచాయతీ అధికారులను వేడు కుంటున్నారు. గ్రామాల్లో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతు వీదుల్లో తిరిగే జనంపై దాడులు చేస్తూ తీవ్ర గాయాలపాలు చేస్తున్నాయి.శనివారం అగ్రహారం,గోనెగండ్ల,వేముగోడు,హెచ్ కైరవాడి, బైలుప్పల, గంజహళ్లి, గ్రామాల్లో 20 మంది పై కుక్కలు దాడి చేశాయి.వారిలో కొందరు గోనెగండ్లలో ఆసుపత్రిలో చికిత్స పొందారు.గత రెండు నెలలో అనాధికారికంగా 350 మంది పై కుక్కలు దాడి చేసిన సంఘటన జరిగింది. ఆసుపత్రి లెక్కల ప్రకారం 200 మందిపై దాడి చేసినట్లు గోనెగండ్ల వైద్యులు తెలుపుతున్నారు.గత నెల క్రితం ఎర్రబాడు గ్రామంలో మల్లికార్జునరెడ్డి కుమారులు భరత్,గౌతమ్‌లు ఇద్దరు ఇంటి దగ్గర ఆటలు అడుకొనుచుండగా వీది కుక్కలు ఒక్కసారి ఇద్దరిపై పిల్లలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి.పిల్లలు అరవడంతో అక్కడ ఉన్న గ్రామస్థులు కుక్కలను తరిమివేశారు.తీవ్రగాయాల పాలైన ఇద్దరి పిల్లలను చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.జనసంచారం అదికంగా ఉన్న సెంటర్ల దగ్గర,మటన్,చికెన్ దుఖాణాల దగ్గర కుక్కల హంగామా అంతా ఇంతా కాదు,అటువైపు వెళ్లాలంటే పిల్లలు,వృద్దులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామాల్లో కుక్కలు వీరంగం చేస్తున్నాయి.ఆయా పంచాయతీ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కుక్కల కాటుకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాక్సిన్ ఇన్‌జెక్షన్‌లు ఉన్నట్లు వైద్యులు పెర్కొంటున్నారు.

**ముందు జాగ్రత్తలుః**

కుక్కకాటుకు గురైన వెంటనే గాయమైన చోట సబ్బు, వేడి నీళ్లతో శుభ్రం చేసుకోవాలని వైద్యులు తెలుపుతున్నారు.స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలని,అంటీ ర్యాబీస్ ఇన్‌జెక్షన్,టీటీ ఇన్‌జెక్షన్ వేయించుకోని ఫైన్ కిల్లర్ మాత్ర వేసుకోవాలన్నారు.జిల,నంజు,కలిగించే పదార్థలను తినకూడదని వైద్యులు సలహా మేరకు వైద్యం చేయించుకోవాలని అన్నారు.

## అధికారుల గైర్హాజర్ కావడంతో మొక్కుబడిగా సాగిన మండల మీట్

- ఇలా అయితే సమావేశాలు ఎందుకు ..?

**గూడూరు,మార్చి 25, ప్రభాతవార్త ః** ప్రతి మూడు నెలలకొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశాలకు రాను రాను వాటి ప్రధాన్యత కొల్పోతున్నడం గమనార్హం. శనివారం గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సునీత అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగడం శోచనీయం. ఈ సమావేశానికి హజరుకావాల్సిన అధికారులు సమయానుభావం పాటించలేదు.దీనికి తోడు తాహశీల్దార్ శివరాముడు సమావేశానికి గర్హాజర్ కావడంతో సమావేశం అరగంటకే ముగించారు. అధికారులు రాక పోతే సమావేశాలు ఎందుకు నిర్వహించాలని కోరం సభ్యులు ప్రశ్నిస్తున్నారు. మొక్కు బడిగా సాగిన మండల మీట్‌లో అధికారులు సభా గౌరవాన్ని పాటించలేదని పలువురు సభ్యులు విస్మయం చెందడం కొసమెరుపు. మండల ఉపాధ్యక్షులు ఇద్దరు ఉండగా వీరిలో ఒకరు రాజమ్మ,మరొకరు సువార్థమ్మలు ఉన్నారు. వీరిలో ఒకరు ఎస్సీ కావడంతో సభలో ఎస్సీకి చెందిన సువార్థమ్మను కింద కూర్చోబెట్టి సభా గౌరవాన్ని అవమానపర్చారని వాపోయ్యారు. మొత్తం మీద నేడు జరిగిన సమావేశం అంతా నామమాత్రంగా సాగింది. సమావేశంకు హజరు కావాల్సిన అధికారులు గైర్హాజరు కావడంతో సమావేశంలో అరగంటలో ముగించుకొని అధికారులు చేతులు దులుపుకోవడం గమనార్హం. దీంతో సమావేశానికి హజరైన కోరం సభ్యులంతా మండల సర్వసభ్య సమావేశాలు అధికారులు మొక్కుబడిగా నిర్వహంచడం వల్ల తమకు ప్రభుత్వం అమలుపర్చే పథకాలు ఎలా తెలుస్తాయని ఆయా గ్రామాల ఎంపీటీసీలు ఆందోళనవ్యక్తం చేశారు. అధికారులు అవలంబిస్తున్న తీరుతో మండల సమావేశాలు ప్రధాన్యత కొల్పోవడం విచారకరమన్నారు. ఈ సమావేశంలో గూడూరు జడ్పీటీసీ మౌలాలి,మునగాల సర్పంచ్ గోపాల్,చనుగొ ండ్ల సర్పంచ్ వెంకటేశ్వర్లు,చనుగొండ్ల ఎంపీటీసీ సభ్యుడు రంగన్న,మండల కో ఆప్సన్ సభ్యుడు దౌలా,ఎంపిడివో మాధవీలత,ఆర్‌డబు ్ల్యఎస్ ఎఇ సనా,ఎంఇవో సునీలమ్మ,పిఆర్ ఎఇ గోపాలరావు,ఇవోఆర్డీ నాగమ్మ,హౌసింగ్ ఎఇ జమ్మన్న,ట్రాన్స్‌కో ఎఇ శ్రీనివాస నాయక్,ఎవో వెంకటేశ్వరరెడ్డి,ఎపిఎం సుధాకర్,ఎపివో రామేశ్వరీలు పాల్గొన్నారు.

## వాయిదా పడ్డ నగర పంచాయతీ వేలాలు

**గూడూరు,మార్చి 25, ప్రభాతవార్త ః** గూడూరు నగర పంచాయతీలో ప్రతి ఏటా నిర్వహించే వేలాలు వాయిదా పడ్డాయి. శనివారం జరగాల్సిన వేలాలు వేలం దారులు పంచాయతీ ఆదాయాలకు సరైన రీతిలో వేలం దారులు పాటలు పాడక పోవడంతో నగర పంచాయతీ కమీషనర్ ఇ.శ్రీనివాసులు వాయిదా వేయించారు. నగర పంచాయతీకి సంబందించిన వారపు సంత మార్కెట్, పెద్ద కమేలా, చిన్న కమేలా,పారిశుద్ధ్యం తొలగింపు వాటికి జరగాల్సిన వేలాలు వాయిదా వేశారు. అయితే దిన మార్కెట్‌కు వేలాలు జరిగాయి. దినమార్కెట్‌కు జరిగిన వేలం పాటల్లో రూ.8లక్షల21వేలు ఆదాయం సమకూరింది. ఇప్పటి వరకు వాయిదా పడ్డిన వాటికి జరిపిన వేలాలు వరుసగా మూడవ సారి వాయిదా పడడం గమనార్హం. వేలం పాట ల్లో చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు,సినియర్ అసిస్టెంట్ విష్ణుకుమార్ పాల్గొన్నారు.

## మల్లాపురంలో వృషభరాజముల బండలాగు పోటీలు



**గూడూరు,మార్చి 25, ప్రభాతవార్త ః** ఉగాది పండుగను పురస్కరించుకొని గూడూరు మండలంలోని మల్లా పురం గ్రామంలో శనివారం వృషభ రాజముల బండలాగు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ఆయా గ్రామాల నుంచి 20 జతల ఎద్దులు పాల్గొన్నాయి. ఈ పోటీలను గ్రామ పెద్దలు జగధీశ్వరరెడ్డి, నాగార్జునరెడ్డి, సుల్తాన్‌భాషలు ప్రారంభించారు. పోటీలల్లో మొదటి స్థానంను బోయ జయ్యన్నకు చెందిన ఎద్దులు సాధించాయి. వీటికి రూ .పదివేల రూపాయలను జగధీశ్వరరెడ్డి అందజేశారు. అలాగే రెండవ బహుమతిని బోయ పెద్ద పాండుకు చెందిన ఎద్దులు గెలుపొందాయి. వీటికి రూ.5వేలను పెద్దకాశమన్నలు అందించారు. అలాగే మూడవ స్ా ్థనంను సోమేశ్వరరెడ్డికి చెందిన ఎద్దులు గెలుపొందాయి. వీటికి రూ.3వేలను సుల్తాన్ భాషలు అందించారు. ఈ కార్యక్రమంలో రాంభూపాల్‌రెడ్డి,తలారి సోమన్న,బోయ పెద్ద దస్తగిరి,మూలింటి పెద్దతిమ్మప్ప,కాశమన్న, కురువశ్రీను, గోకారి,కాశింవలి,చిన్న దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో సమయపాలన పాటించని సిబ్బంది

- కాలం చెల్లిన పామాయిల్ వినియోగం
- భయాందోళనలో గర్భిణులు, బాలింతలు







**జూపాడుబంగ్లా,మార్చి 25 ప్రభాతవార్త** జూపాడుబంగ్లా మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు అస్తవ్యస్తంగా మారాయి. ఆలనాపాలన కరువైంది. పర్యవేక్షణ కొరవడింది. కేంద్రప్రభుత్వం నిర్ధేశించిన లక్షాలు నెవేరడం లేదు. అంగన్‌వాడీ కేంద్రాలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పనిచేయాలి. కానీ అలా తెరిచిన దఖలాలు చాలచోట్ల కానరావడం లేదు. సమయ పాలన అధ్వానంగా మారింది. రోజూ కేంద్రాల పనితీరును తనిఖీ చేయాల్సిన అధికారులు దానిని విస్మరించినట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల నుంచి గర్భిణీలకు, నవజాత శిశువులు, బాలింతలకు అందాల్సిన ఫోషణ పదార్థాలు సక్రమంగా అందడం లేదనే విమర్శలు వెల్లువెతున్నాయి. మండల పరిధిలో 28 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. కేంద్రాల్లో టీచర్లు సమయ పాలన పాటించడం లేదు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు 3,4,5లను శనివారం ఉదయం విలేకర్లు సందర్శించడం జరిగింది. ఆయా కేంద్రాల్లో ఉదయం 10 గంటలైనా టీచర్లు విధులకు హాజరు కాలేదు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పని చేస్తున్న ఆయాలే అన్నీ చూసుకుంటున్నట్లు సమాచారం. అంగన్‌వాడీ కేంద్రాల్లో పామాయిల్ నిల్వలున్నాయి. వీటిని 6 నెలల్లోగా వినియోగించాలని ప్యాకెట్లపై స్పష్టంగా వుంది. అయినప్పటికీ అధికారులే వీటిని సరఫరా చేయడం అనుమానాలకు తావిస్తోంది.స్థానిక 4 వ అంగన్‌వాడీ కేంద్రంలో కాలం చెల్లిన 15 పామాయిల్ ప్యాకెట్లు.విలేకర్ల కంటపడ్డాయి. విజయ ప్రీమియం బ్రాండ్ రిఫైన్ ్డ పామాయిల్‌ను కాంట్రాక్టు పద్ధతిపై జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తోంది. ఒక్కొక్క అంగన్‌వాడీ కేంద్రానికి రెండు నుంచి మూడు పామాయిల్ బాక్సులను (ఒక్కొక్కబాక్సులో సూమారు 900 గ్రాముల వంటనూనెతో 16 ప్యాకెట్లు ఉంటాయి) సరఫరా చేస్తున్నారు. గర్భిణీలకు, బాలింతలకు మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేస్తోంది. వీటిలో పామాయిల్ నూనెను తయారీ తేదీ నుంచి ఆరు నెలల కాలపరిమితిలో వినియోగించాలని ఆ ప్యాకెట్‌పై ముద్రించి ఉంది. కాలం చెల్లిన వంటనూనె వల్ల తమ ఆరోగ్యానికి నష్టం వాటిల్లుతుందేమోనని గర్భిణులు, బాలింతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓను ఫోనుల్లో సంప్రదించగా..అంగన్‌వాడీ కేంద్రాలకు డీలర్లే కాలం చెల్లిన్న పామాయిల్ సరఫరా చేస్తున్నారని, ఎక్కడైనా అలాంటి అయిల్ ప్యాకెట్లు వున్నట్లు తమ ద ృష్టికి వస్తే వాటిని మార్పించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరైన సమయానికి రాని టీచర్లకు మోమొలు జారీ చేయడం జరుగుతుందన్నారు.

## పురాతన ఆలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం కృషి
### - ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



**అవుకు, మార్చి25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పురాతన ఆలయాల పునరుద్ధరణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తుందని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం అవుకు మండలంలోని గడ్డమేకలపల్లె గ్రామంలో శ్రీ భక్త రామాంజనేయ శ్రీరాముల గుడి ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్న చర్యలతో రాష్ట్రంలోని పురాతన ఆలయాలకు మరియు నూతన ఆలయాలకు అన్నింటికి మహర్ధశ వచ్చిందని ఆయన అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో హిందు పురాతన దేవాలయాలు అధికంగా ఉన్నాయని ఆయన తెలియజేశారు. వీటి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు గోపవరం గోపాల్‌రెడ్డి, తమ్మడలపల్లె సర్పంచ్ యన్నం వెంకట్రామిరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది మహోత్సవంలను విజయవంతం చెసినందుకు మంగళాశీర్వదములు

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి25, ప్రబాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో ఈ నెల 19 నుండి 23 వరకు జరిగిన ఉగాది మహోత్సవంలను భక్తులందరు విజయవంతం చేసినందుకు అందరికి మంగళాశీర్వాదములు, మరియు అబినందనలు తెలియజేయడం జరుగుతుందని అని శ్రీశైల పిఠాదిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ చెన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహస్వామి వారు తెలిపారు. ఈ సందర్భగా వారు శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్. లవన్నతో కలసి దేవస్థానం పరిపాలన సమావేశ భవనంలో శనివారంనాడు విలేఖర్ల సమావేశంలో మాట్లడారు. వారు మాట్లడుతూ ఉగాది మహోత్సవంను భక్తులు చాల మంచిగా దిగ్విజయంగా జరిగిందని అన్నారు. భక్తులందరికి కూడా మంచి సౌకర్యాలను దేవస్థానం ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. ఈ ఏడాది భక్తులందరు కూడా చెప్పారు చాల మంచిగా జరిగిందని తెలపడం జరిగిదందన్నారు. దేవస్థానం ఉంచిన నిబందనలను అందరు పాటించి మంచి వాతవరణంలో దర్శనం చెసుకోవడం జరిగిందని తెలిపారు. కాలినడక వచ్చే భక్తులకు బీముడు కొలనులో భక్తులు చాల ఇబ్బందులకు గురిఅవుతున్నారని అక్కడ మెట్ల మార్గం ఏర్పాటు చేస్తే బాగుంటుందని తెలిపారు. అదే విధంగా ఈఓ ఎస్. లవన్న మాట్లాడుతూ గత ఏడాది ఉగాదికి భక్తులు 4లక్షల80 వెల మంది శ్రీశైలం రావడం జరిగిందని, ఈ ఏడాది 6 లక్షల మంది భక్తులు శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. ఉగాది మహోత్సవాల్లో కన్నడ భక్తులు దేవుళ్లలాగా అర్ధం చేసుకున్నారని తెలిపారు. ఉత్సవాలు విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన దన్యవాదములు తెలపడం జరుగుతుందని చెప్పారు.

## చిన్న గుమ్మడాపురం రోడ్డు పనులు పూర్తి చేయాలని

**కొత్తపల్లి, మార్చి 25, ప్రభాతవార్త:** ఆర్. అండ్ బి రోడ్డు బస్ స్టాప్ నుండి చిన్న గుమ్మడాపురం వరకు 0.8 కి.మీ. రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని సిపియం మండల నాయకులు ఎన్. స్వాములు, ఎం. జ్ఞానసూర్యుడు డిమాండ్ చేశారు. శనివారం అర్ధాంతరంగా నిలిచి పోయిన రోడ్డు పనులు పూర్తి చేయాలని సిపియం నాయకులు సంతకాలు సేకరణ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు చిన్నగుమ్మడాపురం వరకు రూ.66.70లక్షల నిధులతో 2019లో మెగా ఇంజనీరింగ్ కంపెనీ వారు ప్రారంభించారని, కేవలం పాత రోడ్డును జేసిబితో తవ్వి వదిలివేశారని దీంతో గ్రామ ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కరంగా మారిందని కావున వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు, ప్రభాకర్, అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలందేవస్థానం హరియర్ ఆడిట్ పరిశీలన ప్రారంభం

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి25, ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగక్షేత్రమైన శ్రీశైలందేవస్థానంకు సంబందించిన హరియర్ ఆడిట్ పరిశీలన ప్రారంబించడం జరిగిందని శ్రీశైలం అసిస్టేంట్ ఆడిట్, స్టేట్ ఆడిట్ ఆదికారి నీలం రమేష్ శనివారంనాడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా జిల్లా ఆడిట్ ఆదికారి ఆర్. స్రవంతి ఆదేశాల మేరకు 2018, 2019 సంవత్సరానికి చెందిన హరియర్ ఆడిట్‌ను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈక్రమంలోనే రాయలసీమ నాల్గవ జోనకు చెందిన 13 మంది ఆడిట్ ఉద్యోగులతో ఆడిట్ చెయించడం జరుగుతుందని వివరించారు. అదే విధంగా2021, 2022 సంవత్సరానికి సంబందించిన ఆడిట్ శ్రీశైలం అసిస్టేంట్ ఆడిట్, స్టేట్ ఆడిట్ ఆదికారి శ్రీశైలం వారి పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## కొలతల ప్రకారమే వేతనాలు

**కొత్తపల్లి, మార్చి 25, ప్రభాతవార్త:** మండలంలో చేపట్టి ఉపాధి పనులకు కొలతల ప్రకారమే వేతనాలు అందుతాయని మండల అభివృద్ధి అధికారి మేరీ అన్నారు. శనివారం నందికుంట గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఎండల తీవ్రత అధికంగా ఉండడం వలన ఉదయం 11 లోపు పనులు ముగించాలన్నారు. ఆరు వారాల నుంచి మాకు వేతనాలు అందడంలేదని కూలీలు ఎం.పి.డి.ఓ.ను కోరగా వీలు అయినంత వేతనాలు అంధించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ రాజునాక్, టెక్నికల్ అసిస్టెంట్ ఓబులమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ స్వాములు పాల్గొన్నారు.

## పగిడ్యాల గ్రామపంచాయతీకి అదాయం రూ. 234000లు

**పగిడ్యాల, మార్చి 25, ప్రభాతవార్త :** పగిడ్యాల గ్రామపంచాయతీ నందు 2023-2024 అర్థికసంవత్సరానికి సంబంధించి వేలం పాటలు శనివారం నిర్వహించారు. బండ్లమెట్ట, సంతమార్కెట్, వాణికు మొత్తం రూ. 125166లు, వాణిజ్యరూములకు రూ. 50000లు మొత్తం కలిసి రూ. 175166లు అప్సెట్ ప్రైజ్ గా నిర్ణయించారు. ఇందులో బండ్ల మెట్ట సంత మార్కెట్ రూ. 174000లు లతో టి. తిమ్మయ్య వేలం పాట పాడి దక్కించుకున్నారు. వాణిజ్య రూములను ఇదివరకే ఉన్నవారు రూ. 60000లతో వేలంపాట పాడి దక్కించుకున్నారు. మొత్తం వేలం పాట ద్వారా గ్రామ పంచాయతీకి రూ. 234000లు అదాయం వచ్చిందనీ మండల విస్తరణాధికారి పుల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాల శేషన్న, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## మీ తలరాతలే మారుస్తానన్న జగన్... నేడు 52 జిఓతో ద్రోహం

**- బంజరాసేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**

**నంద్యాల విద్య, మార్చి 25, ప్రభాతవార్త:** అన్నివిధాల అభివృద్ధి చెందిన వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనుల పక్షపాతిగా నిలబడాలంటే నేడు ఇచ్చిన జిఓనం.52ను ఉపసంహరించుకోవాలని అల్ ఇండియా బంజార సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ నాయక్, బాలునాయక్‌లు కోరారు. శనివారం జిల్లా కలెక్టరు డా. మనజీర్ జిలాని సామూన్‌ను కలిసి గిరిజనులకు జరిగిన నష్టాన్ని వివరించారు. ఏపీలో వాల్మీకులు, బోయ ఇతర కులస్థులు అన్నిరకాలుగా అభివృద్ధి బాటలో ఉన్నారని అలాంటి వారిని ఎస్టీ జాబితాలో చేరిస్తే భావి తరాల పిల్లల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. ఒక్కసారి ముఖ్యమంత్రిగా చేసి చూడండి మీ తలరాతలే మారుస్తానని చెప్పిన ముఖ్యమంత్రి నేడు ఇతర కులాలను ఎస్టీలో కలుపుతూ జీఓనం.52ను తీసుకువచ్చి గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. మా జీవితాలలో వెలుగులు నింపుతారని అనుకున్నామని కానీ ఇలా చేస్తే 2024 ఎన్నికల్లో గిరిజనులంతా ఏకమై తమ ఓటు హక్కుతో సత్తా చూపించడానికి సిద్ధమవుతామని పేర్కొన్నారు. ఎస్టీ కారొ్పరేషన్‌లో ఉండాల్సిన నిధులు అనేక సంక్షేమ పథకాలకు ఉపయోగించుకున్నారే తప్పా మా గిరిజనులకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని వాపోయారు. కార్యక్రమంలో దుమావత్ స్వామినాయక్, పాణ్యం తిరుపాల్‌నాయక్, అడ్వకేట్ విజయ్‌నాయక్, బాలునాయక్, సుధాకర్‌నాయక్, స్వామి నాయక్, రవీంద్రనాయక్, బిల్డర్ బాలునాయక్, కృష్ణానాయక్, కాళింగ్ గిరిరాముడు, ఈశ్వర్‌నాయక్, రాముడు నాయక్, జురుపాల కృష్ణుడు, శ్రీరాంనాయక్, గోపినాయక్ తదితర గిరిజనులు పాల్గొన్నారు.

## 28 నుంచి గంజహళ్లి బడేసాహెబ్ స్వామి మాస పూజలు

**-ఉదయం రాష్ట్రస్థాయి న్యూకేటరిగి ఎద్దుల బండలాగుడు పోటీలు**

**గోనెగండ్ల మార్చి 25 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో వెలసిన మహత్మ బడేసాహెబ్ స్వామి వారి మాస పూజలు మంగళవారం జరగనున్నట్లు దర్గా ధర్మకర్త, పీఠాధిపతులు తెలిపారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున హజరై మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. స్వామి వారి జీవసమాది.నీ ప్రత్యేక పూలతో అలంకరిస్తారు. ఈపూజా కార్యక్రమంలో వేలాది మంది భక్తులు హజరవుతారన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే మంగళవారం ఉదయం రాష్ట్రస్థాయి న్యూకేటగిరి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.50వేలు, రెండవ బహుమతి రూ.40వేలు, మూడవ బహుమతి రూ.30వేలు, నాల్గొబహుమతి రూ.20వేలు, ఐదో బహుమతి రూ.10వేలు అందజేస్తున్నామన్నారు. ఆసక్తి గల వారు రూ.600లు ప్రవేశ రుసుము చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే సాయంత్రం కూచిపూడి నృత్యప్రదర్శన, భజనగీతాలు, అన్నమయ్య, సంకీర్తనలు, ఖవ్వాలి గీతాలాపన జరుగుతున్నట్లు తెలిపారు. బండలాగుడు పోటీలలో పాల్గొనేవారు వివరాలకు 9441181021, 7989728402లను సంప్రదిచాలని కోరారు.

## ఈద్గా నిర్మాణానికి రూ.2 లక్షలు విరాళం

**మాధవరం(మంత్రాలయం), మార్చి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో నూతన ఈద్గా నిర్మాణానికి మాజీ కెడిసిసి ఛైర్మెన్ నల్లగౌనురామిరెడ్డి కుమారులు, వైసిపి నాయకులు రాఘవేంద్రరెడ్డి శనివారం రూ.2 లక్షలు విరాళం అందజేశారు. ముస్లిం సోదరుల అభ్యున్నతికి పాటుపడటానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డి తెలిపారు. ఈ నగదు విరాళం అందజేసిన రామిరెడ్డి తనయులకు ముస్లిం సోదరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, వైసిపి యువ నాయకులు రామకృష్ణారెడ్డి ముస్లిం మైనార్టీ పెద్దలు ఫరూక్, ఆలంభాష, రఫిక్ అఫిసాబ్, ట్రాక్టర్ ఖాజ, కడబూరు హుసేన్, మహమ్మద్ ఆలి, కట్టుబడి అహమ్మద్, ఉసేన్ ఆలం తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి- సిడిపిఓ నాగమణి

**చిలకలడోణ(మంత్రాలయం), మార్చి 25, ప్రభాతవార్త:** మండలంలోని గర్భవతులు, బాలింతలు తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తద్వారా పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవంతులుగా, బరువుగా పుడతారని సిడిపిఓ నాగమణి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో ఉన్న అంగన్‌వాడి సెంటర్ 4లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పోషణ పక్వాడ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రభుత్వ ఆహారాన్ని తీసుకోవడం ద్వారా అనీమియాను తగ్గించుకోవచ్చన్నారు. అదేవిధంగా వైఎస్‌ఆర్ కిట్‌ను వినియోగించుకోవాలన్నారు. పిల్లలను ఎప్పటికప్పుడు బరువును చెక్ చేయాలన్నారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి బరువు పెరిగేవిధంగా చర్యలుతీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మిభాయి, టీచర్లు ఫాతిమా, రజియా, శ్యామల, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## పగిడ్యాల మండలానికి వైఎస్‌ఆర్ ఆసరా కింద రూ.6కోట్ల 82లక్షలు

**పగిడ్యాల, మార్చి 25, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలానికి 3వ విడత వైఎస్‌ఆర్ అసరా కింద రూ. 6.కోట్ల, 82లక్షలు మహిళా సంఘాలకు రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వారిఖాతాల్లో జమచేసేందుకు శ్రీకారం చుట్టారనీ ఎపిఎం శ్రీనివాసులు శనివారం తెలిపారు. మండలంలో 756 సంఘాలకు 7564 సభ్యులకు మొత్తం మూడు విడతలుగా ఆసరా కింద రూ.20 కోట్ల 46 లక్షలు పొదుపు సంఘాలకు వారి ఖాతాల్లో జమకావడం జరిగిందన్నారు. రైతు బరోసా కేంద్రాలలో రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ఆసరా ప్రారంభకార్యక్రమాన్ని మహిళా పొదుపు సంఘాలు హజరై వీక్షించారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి పుల్యాల దివ్య, రాష్ట్రహౌసింగ్ కార్పోరేషన్ డైరెడ్డర్ రమాదేవి, మండల వైఎస్ ప్రసిడెంట్ పల్లె అరుణమ్మ, మండల అభివృద్ధి అధికారి బివి రమణ, సిసిలు పొదుపు సంఘాలు పాల్గొన్నారు.

## తనకు న్యాయం చేయాలని పోలీసు స్టేషన్ వద్ద మహిళ ధర్నా

**నందికొట్కూరు, మార్చి 25, ప్రభాతవార్త:** తన భర్త నిత్యం వేధిస్తున్నాడని దాడికి సైతం పాల్పడుతున్నాడని అతనిపై కేసు నమోదు చేయాలని ఓ మహిళా పోలీసు స్టేషన్ వద్ద ధర్నా చేపట్టింది. వివరాలలోకి వెళితే పాణ్యం నియోజకవర్గం కొణిదేడు గ్రామానికి చెందిన కవితను నందికొట్కూరు మండలం వడ్డెమాను గ్రామానికి చెందిన అశోక్‌తో 2019లో వివాహం అయింది. అయితే కొంత కాలంగా తన భర్త అశోక్ విపరీతమైన వేధింపులకు గురి చేయడంతో తాళలేక బ్రాహ్మణకొట్కూరు పోలీసు స్టేషన్ వెళ్ళి నా భర్తపై ఫిర్యాదు చేసినట్లుగా ఆమె తెలిపారు. అయితే వారం రోజులు గడిచిన పోలీసులు కేసు తీసుకోలేదని శనివారం పోలీసు స్టేషన్ వద్ద తన భంధువులతో కలిసి ఆమె ఆందోళన చేపట్టింది. దీనిపై బ్రాహ్మణకొట్కూరు ఎస్ఐని వివరణ కోరగా నేను ఆమెతో మాట్లాడడం జరిగిందని కౌన్సిలింగ్ ఇచ్చామని అయిన ఆమె ఇలా చేయడం సరిగా లేదని కుటుంబాన్ని కలిపేందుకు ప్రయత్నించామన్నారు.

## తెలుగుగంగ ఆయకట్టు రైతుల్లో అయోమయం......

**ఏప్రిల్ 15 వరకే సాగునీరు ఇస్తామన్న ప్రభుత్వం.....**

**-మే మొదటివారం వరకు సాగునీరు రైతన్నలు ఆశలు.....**

**బండిఆత్మకూరు, మార్చి 25, ప్రభాతవార్త:** రబీ పంటల సాగు రైతులకు ఏప్రిల్ చివరికి వరకు నీరు అందితే కానీ తమ పండుతాయోలేదోని రైతులు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. తెలుగుగంగ కాల్వ కింద రబీలో సాగుచేసేందుకు ప్రభుత్వం ఏప్రిల్ 15 వరకే సాగునీరు అందిస్తామని అధికారులు, నాయకులు తెలిపారు. దీంతో పంటలు చేతికి వచ్చే సమయానికి రెండు మూడు తడులు తడిపితే కానీ పంట చేతికి వచ్చేసూచనలున్నాయి. మే మొదటి వారం వరకు సాగునీరు ఇవ్వకుంటే పంటలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు అందోళన చెందుతున్నారు. మండలంలోని 12 గ్రామాలకు చెందిన వేల మంది రైతులు నష్టపోయే ప్రమాదం పొంచివుందని మే మొదటి వారం వరకు సాగునీరు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు రైతుల సాగునీటి అవసరాలు దృష్టిలో వుంచుకొని సాగునీరు ఇవ్వాలన్నారు. గత ఏడాది 18 కిలోమీటర్ల పొడువునా కాల్వపనులు చేస్తున్నామని నీరు ఇవ్వలేదని ఈసారి కూడ సాగునీరు ఇవ్వకపోతే అధిక సంఖ్యలో చిన్న, సన్నకారు, కౌలు రైతులు పంటలను సాగుచేస్తున్నారు. సాగునీరు ఇవ్వకపోతే పంటలు తీవ్రంగా నష్టపోతామని అధిక అప్పులతో చావే శరణ్యమనే చిన్న, సన్నాకారు, కౌలు రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక ఎకరానికి రూ.35 వేల నుంచి 40 వేల రూపాయల పెట్టుబడి ఖర్చువస్తుందన్నారు. వెలుగోడు రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 16 టిఎంసిలు కాగ, ప్రస్తుతం 4.55 టిఎంసిలు నిల్వ ఉందని వీటిని అధికారులు జాగ్రత్తగా నీటిని వాడుకుంటే మే మొదటి వారం వరకు సాగునీరు ఇవ్వవచ్చని రైతులు, మేధావి వర్గం అంటుంది. ఫోర్తు సబ్ డివిజన్ 10 నుంచి 19 బ్లాకుల వరకు నీరు ఎక్కువ అవసరం లేదని పంటలు వరిపంటలు కోత దశలో ఉందని కొన్ని చోట్ల పొట్టదశలో ఉన్నాయని నీరు వృదా అవుతుందోమోనని రైతుల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికార యంత్రాంగం, ఉన్ననీటిని సద్వినియోగం చేసేలా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు. మండలంలోని సంతజూటూరు, పెద్దదేవులాపురం, చిన్నదేవులాపురం, లింగాపురం, జిసిపాలెం, నారాయణపురం, బండిఆత్మకూరు రైతులు జిల్లా కలెక్టరును ఏఒక్క ఎకరా నష్టపోకుండా రైతులను అదుకోవాలని వారు కోరారు.

## 27న గ్రామ పంచాయితీ మార్కెట్ వేలం పాటలు

**వెలుగోడు, మార్చి 25, ప్రభాతవార్త:** ఈ నెల 27న ఉదయం 11 గంటలకు వెలుగోడు మేజర్ గ్రామ పంచాయితీ 2023-24కు గాను మార్కెట్ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లుగా గ్రామ పంచాయితీ కార్యదర్శి ఓ ప్రకటనలో తెలిపారు. 2023 ఏప్రిల్ 1 నుండి 2024 మార్చి 31 వరకు అనగా ఒక ఏడాది పాటు రుసుములు వసూలు చేసుకొనుటకు వేలం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన వారు సంతమార్కెట్‌కు రూ.50 వేలు డిపాజిట్, బస్టాండుకు రూ.50 వేలు, జంతు వధశాలకు రూ.30వేలు, డి.డి. ద్వారా చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు. వేలాలు దక్కించుకున్నవారు మూడు శాతం స్టాంపు డ్యూటి ఖచ్చితంగా చెల్లించాలి అలాగే కరారు నామా(అగ్రిమెంట్) వ్రాసి ఇవ్వాలి, వేలంలో పాల్గొనే వారు గ్రామ పంచాయితీకి ఎలాంటి బకాయిలు ఉండరాదని, వివరాలకు ఆఫీసు నందు సంప్రదించాలని తెలిపారు.

## నలుగురిపై కుక్కల దాడులు



**నందికొట్కూరు, మార్చి 25, ప్రభాతవార్త:** పట్టణంలోని హాజీనగర్‌లో నలుగురిపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. శనివారం 5వ తరగతి చదువుతున్న అఫ్రిద్ తన తండ్రితో కలిసి వెళుతుండగా కుక్కలు దాడి చేయగా కుమారుని రక్షించేందుకు తండ్రి ప్రయత్నించగా ఇరువురికి గాయాలు అయ్యాయి. అలాగే వీధి చివరిన మరో ఇద్దరిపై దాడి చేశాయి. గాయపడిన వారికి స్తానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సలు నిర్వహించారు. పట్టణంలో విపరీతంగా పెరిగిన కుక్కలను పట్టి తరలించాలని స్తానికులు కోరారు.

## పత్తికొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నిక

**పత్తికొండ, మార్చి25, ప్రభాతవార్త:** మేధావుల ఐక్యతతో అందరికి అనుకూలంగా ఉండి ఐక్యమత్యంతో పనిచేస్తానని మేధావులు కలిసి తీసుకున్న నిర్ణయంతో మేధావులు ఏ నిర్ణయం తీసుకున్న మంచి కోసమే నిర్ణయాలు నిర్ణీతంగా భావిస్తారు. ఒక ట్రెండు సార్లు పునరాలోచనతో చేసే విజయాలకు నాందిపలుకుతారు. బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రముఖ న్యాయవాదులు, మేధావులు కలిసి తీసుకునే నిర్ణయాలతో న్యాయవాదుల సంఘం ఎన్నికలు ఏక్రగీవం చేయడంతో అన్ని వర్గాల వారు హర్షం వ్యక్తం చేశారు. పత్తికొండ నియోజకవర్గ సంఘం అధ్యక్షులుగా కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా రంగస్వామిలు ఎన్నికయ్యారు. న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా ఎన్. కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా రంగస్వామి, ఉపాధ్యక్షులుగా దామోదరాచారి, ట్రెజరర్‌గా మహేష్, లైబ్రేరి రవికుమార్, మహిళా ప్రతినిధిగా సరోజ బాయిలు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులకు న్యాయవాదులందరూ పూలమాలవేసి సత్కరించారు.

## నశింబీ మృతికి మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి సంతాపం



**బనగానపల్లెరూరల్, మార్చి25, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక బీసీ రాజారెడ్డి కాలనీకి చెందిన జాఫర్ హుస్సేన్(ఇటుకల చిరు) మాతృమూర్తి నశింబీ(80) అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి వారి నివాసం వద్దకు వెళ్లి మృతురాలి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వేలం పాటలు నిర్వహించిన అధికారులు

**కర్నూలు విద్య, మార్చి 25, ప్రభాతవార్త:** కర్నూలు మండలంలోని గార్గేయపురంలో టమోట మార్కెట్‌కు సంతమార్కెట్ శనివారం కరూ న్లు డిఎల్‌పిఓ తిమ్మక్క అధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు వేలం పాటలు నిర్వహించగా టమోట మార్కెట్‌ను రూ.4 లక్షలకు సర్దార్‌బేగ్ వేలం పాట దక్కించుకున్నారు. అలాగే సంతమార్కెట్‌కు బాల చెన్ను రూ.86 వేలకు వేలం పాట పాడి దక్కించుకున్నారు. కార్యక్రమంలో కర్నూలు మండల ఇఓ ఆర్‌డివై నాగేశ్వర్‌రెడ్డి, గార్గేయపురం సర్పంచ్ సోమేశ్వరమ్మ, ఎంపిటిసి జ్యోతి లత, గార్గేయపురం పంచాయితీ సెక్రెటరీ పురుశోత్తమ్, గార్గేయపురం వైసీపీ నాయకులు ఆర్ ఏసేపు, సురేష్, గార్గేయపురం, శివరామాపురం రైతులు పాల్గొన్నారు.

## వాల్మీకులు టిడిపికి కొండంత అండ..

**-సాధికారిత కమిటీ సభ్యుల నూతన నియామకం...**

**-నంద్యాల పార్లమెంటు టిడిపి అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి**

**నంద్యాల, మార్చి 25, ప్రభాతవార్త:** రాయలసీమలో వాల్మీకి బోయలు తెలుగుదేశం పార్టీకి కొండంత అండ అని మారుతున్న సమీకరణల కారణంగా వీరు రాష్ట్రంలో ఎన్నికలను శాశించేదిశగా వెళ్లారని వీరి ఓట్లు టిడిపి పార్టీ విజయానికి దోహదం చేస్తాయని నంద్యాల పార్లమెంటు టిడిపి అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని టిడిపి అధ్యక్షులు అచ్చెన్నాయుడు, వాల్మీకి బోయ సాధికారిత కమిటీ రాష్ట్ర కన్వీనర్ పూల నాగరాజుల అధ్వర్యంలో జిల్లాలో సాధికారిత కమిటీ సభ్యుల నియామకాన్ని ఎంపిక చేశారు. జిల్లాలోని నంద్యాల నియోజకవర్గానికి సంజీవకుమార్, పి రామచంద్రుడు, శ్రీశైలం నియోజకవర్గానికి భూపని స్వామిసురేష్, కె వీరా, ఆళ్లగడ్డ నియోజకవర్గానికి వైవి మురళీ, బి వెంకటసుబ్బయ్య, పాణ్యం నియోజకవర్గానికి బి రాజశేఖర్‌నాయుడు, బి రవికుమార్, నందికొట్కూరు నియోజకవర్గానికి కె నారాయణ, మూల గోపాల్, డోన్ నియోజకవర్గానికి బి రాముడు, బి గోవిందు, బి వెంకటేశ్వర్లు, బనగానపల్లె నియోజకవర్గానికి ఎం రాముడు, కె మద్దిలేటిలను నియోజకవర్గ ఇన్‌చార్జీలుగా నియమించారు. రాష్ట్ర బిసి సెల్ టిడిపి అధ్యక్షులు వాల్మీకీ అధ్యక్షులు బి గోవిందనాయుడు, నంద్యాల పార్లమెంటు బిసి వాల్మీక బోయ అధ్యక్షులు బోయ రామకృష్ణలు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో టిడిపి పార్టీని గెలిపించుకునేందుకు ఐక్యమత్యంతో కృషిచేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం వాల్మీకి బోయలను ఓటుబ్యాంకుగానే వాడుకుందని వారికి ఎలాంటి న్యాయం చేయలేదని పేర్కొన్నారు. సమావేశంలో వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

## మైపర్ జాబ్ మేళాకు విశేష స్పందన



**కర్నూలు విద్య, మార్చి 25, ప్రభాతవార్త:** నగరంలోని ఏ క్యాంపు నందు గల మదర్ థెరిసా ఫార్మసికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నందు మెడి అసిస్టెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు వారి యొక్క ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సుమారుగా బి ఫార్మసీ, ఎం ఫార్మసీ చదివిన 10 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. రవికుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా. కె సురేష్ అకాడమి డీన్ రాజ్‌కుమార్, మెడి అసిస్టెంట్ కంపెనీ అంజన్‌కుమార్, హెచ్‌ఆర్ వారు పాల్గొనా న్నరు. ఈ క్యాంపస్ ద్వారా 20 మంది తీసుకోవడం వారికి కంపెనీ యొక్క అఫర్ లేటర్‌ను అందజేయడం జరిగింది. ఈప్రాంగణ ఎంపిక కోసం 23, 24 తేదిల్లో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. కళాశాల డైరెక్టరు డా. అదిమూలపు సతీష్ ఎంపికైన విద్యార్థులను అభినందించడం జరిగింది.

ఐటం నెం 5

ఫోటో నెం. 5

ఫోటో రైటప్: నివాళీలు అర్పిస్తున్న కూలీలు

## దున్నే వాడికే భూమి పంచాలి

నందికొట్కూరు, మార్చి 25, ప్రభాతవార్త: దున్నే వాడికే భూమి పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి. పక్కీర్‌సాహెబ్, సిఐటియు పట్టణ కార్యదర్శి గోపాలక్రిష్ణ డిమాండ్ చేశారు. శనివారం బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనుల వద్ద గుంటూరు బాపనయ్య 45వ వర్ధంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు 1919లో అట్టడుగు దళిత వ్యవసాయ కార్మిక కుటుంబంలో జన్మించి అంటరాని తనం కారణంగా అనే అవమానాలు కమ్యూనిస్టు నాయకులతో కలిసి పోరాడాడని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు నిర్వహించి దున్నే వాడికే భూమి పంచాలని, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ నైజాం నవాబులకు పోరాటాలు చేసి ప్రజలను చైతన్యం చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పుల్లన్న, ముర్తుజాబి, లక్ష్మీదేవి, నాగలక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు సహాయం



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న తహశీల్దార్, రెడ్ క్రాస్ సభ్యులు

మహానంది, మార్చి 25, ప్రభాతవార్త: మహానంది మండలం అల్లినగరం గ్రామంలో గత మూడు రోజుల క్రితం ప్రమాదవశాత్తు పూరిగుడిసెలు దగ్ధం అయ్యాయి. విషయం తెలుసుకున్న నంద్యాల రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి, మహానంది మండల రెడ్‌క్రాస్ సొసైటి చైర్మన్ అమర్నాద్ అధ్వర్యంలో వంటసామాగ్రి, నిత్యావసర వస్తువులు పంపిణిచేశారు. ముఖ్య అతిథిగా మహానంది తహశీల్దార్, రెడ్‌క్రాస్‌సొసైటి అధ్యక్షులు జనార్ధన్‌శెట్టి చేతుల మీదుగా నిత్యావసర సరుకులు, వంటసామాగ్రి పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ నారాయణరెడ్డి, విఆర్వో కృష్టాన్నమ్మ, రెడ్‌క్రాస్ సభ్యులు రాంప్రసాద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిఫ్‌కు విద్యార్థి ఎంపిక



**గోనెగండ్ల మార్చి 25 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం నాలుగేళ్లుగా మెరిట్ విద్యార్థులకు అందజేసే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిఫ్‌కు గోనెగండ్ల మోడల్ స్కూల్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్న ప్రవీణ్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ షహినా పర్వీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ స్కాలర్షిఫ్ కింద ఏడాదికి రూ.12000 వేలు ప్రకారం ఇంటర్ మీడియట్ ద్వితియ సంవత్సరం వరకు వస్తుందని తెలిపారు. ఈడబ్బు విద్యార్థి ఉన్నత చదువులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థి ప్రవీణ్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

## మదర్‌మోడల్ స్కూల్‌లో సరస్వతి పూజ




**అవుకు, మార్చి25, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని మదర్ మోడల్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో శనివారం సరస్వతి పూజ నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు వచ్చేనెల నుండి ప్రారంభమవుతుండగా విదా ్యర్థులకు సరస్వతి దేవి ఆశీర్వాదం కోసం మరియు విద్యాప్రసన్నత కోసం ఈ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్నారని తెలిపారు. అదే విధంగా విద్యార్థుల జీవితంలో పదవ తరగతి అనేది చాలా ప్రాముఖ్యమైనదని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు గొప్ప విద్యావంతులు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్, ఉపాధ్యాయులు విజయ్, మద్దిలేటి, బాలన్న, మధు, ఉసేన్‌బీ, శ్రావణి పాల్గొన్నారు.

# నందవరం శ్రీ చౌడేశ్వరిదేవిని దర్శించుకున్న పాణ్యం ఎమ్మెల్యే



**బనగానపల్లె, మార్చి25, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి జ్యోతి ఉత్సవాలు గత మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు శనివారం అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డిలు ఆలయానికి చేరుకోగానే ఆలయ ఈవో వివిఎన్ రామానుజన్ ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డిలు అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వారికి అమ్మవారి తీర్థప్రసాదాలతోపాటు వేద ఆశీర్వనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ పి.ఆర్.వెంకటేశ్వరరెడ్డి, పి.ఆర్.మురళీమోహన్‌రెడ్డి, తమ్మడపల్లె సర్పంచ్ యన్నం వెంకట్రామిరెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, సర్పంచ్ తులసిరెడ్డి, గంగుల శేఖర్‌రెడ్డి, తమ్మడపల్లె మాజీ సర్పంచ్ మధు, నయనాలప్ప ఈవో బి.చంద్రుడు, కుమ్మరి సురేష్, జిల్లెల్ల శంకర్‌రడ్డి, జిల్లెల్ల శివరామిరెడ్డి, అల్లె సురేష్‌రెడ్డి, వెంకటాపురం టి.శ్రీనివాసరెడ్డి, గోపవరం గోపాల్‌రెడ్డి, బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు, బనగానపల్లె ఎస్ఐ పి.రామిరెడ్డి, అవుకు ఎస్ఐ జగదీశ్వరరెడ్డి, నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించిన

**- వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి**

**బనగానపల్లె, మార్చి25, ప్రభాతవార్త:** ఉగాది పండుగను పురస్కరించుకుని కాటసాని ఓబుళరెడ్డి యూత్ ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలోని అవుకుమెట్ట వద్ద గల వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణంలో రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర నమెంట్ పోటీలను వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ మేరకు కాటసాని తిరుపాల్‌రెడ్డి ముందుగా క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం అనంతరం టాస్‌వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ముందుగా కాటసాని తిరుపాల్‌రెడ్డి బ్యాటింగ్ ఆడి క్రీడాకారులను ఉత్తేచపరిచారు. ఇందులో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి రూ.30వేలు, రెండవ బహుమతి రూ.20వేలు, మూడవ బహుమతి రూ.10వేలను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. మొత్తం పోటీల్లో 40జట్లు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాటసాని తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యతోపాటు క్రీడలు కూడా చాలా అవసరమని యువతకు క్రీడలను ప్రోత్సహించడానికి వైసీపీ యువ నాయకులు కాటసాని ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో క్రీడా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి క్రీడా పోటీలు దోహదపడతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఈసారి ఎల్లయ్య, అంబటి రవిరెడ్డి, కాటసాని ఓబుళరెడ్డి యూత్ సభ్యులు సుదర్శన రెడ్డి, అత్తార్ అఖిల్ ఉసేన్, మమ్మదా, ఆర్గనైజర్లు మహేంద్ర, జాని, ప్రతాప్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న స్పందన

**కర్నూలు, మార్చి 25, ప్రభాతవార్త :** ఈ నెల 27 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో ఖిస్పందనఖి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా స్పందన కార్యక్రమం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## స్మశాన వాటికలకు స్థలాలను గుర్తించండి



**కర్నూలు, మార్చి 25, ప్రభాతవార్త :** స్మశాన వాటికలకు స్థలాలను గుర్తించని గ్రామాలలో, త్వరితగతిన గుర్తించాలని సిఎం కార్యాలయ సెక్రెటరీ ముత్యాల రాజు అన్ని జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. శనివారం రెవెన్యూ కి సంబంధించిన భూ అంశాల మీద వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎం కార్యాలయ సెక్రెటరీ ముత్యాల రాజు అన్ని జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారుకర్నూలు కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు, జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి పాల్గొన్నారుఈ సందర్భంగా సిఎం కార్యాలయ సెక్రెటరీ ముత్యాల రాజు మాట్లాడుతూ అసైన్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ ల్యాండ్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న సర్వే మరియు డిమార్కేషన్ పనులు వారంలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎస్సీ కమ్యూనిటీ కి సంబంధించిన స్మశానవాటికల స్థలాల గుర్తింపు కొన్ని జిల్లాలోని 396 గ్రామాలలో గుర్తించలేదని, వాటిని త్వరితగతిన గుర్తించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. చుక్కల భూములకు సంబంధించి కలెక్టర్లు చాలా బాగా చేశారని పేర్కొన్నారు. భూముల అంశం అనంతరం జిల్లాలో ఏవైనా ముఖ్యమైన శాఖలకు సంబంధించిన ఖాళీగా ఉన్న పోస్టుల గురించి జిల్లా కలెక్టర్ లను అడిగి తెలుసుకున్నారు.

## వాల్మీకులకు న్యాయం చేసిన ఘనత జగనన్నకే దక్కుతుంది-వైకాపా



**వెల్దుర్తి, మార్చి25, ప్రభాతవార్త :** వాల్మీకులకు న్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న)కే దక్కుతుందని వైకాపా నాయకులు మాధవస్వామి, వెంకటనాయుడులు అన్నారు. మండలంలోని రామళ్లకోట సచివాలయంలో శనివారం వారు వాల్మీకి సోదరులతో కలిసి సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జగనన్న పాదయాత్రలో వాల్మీకుల కష్టాలను గుర్తించి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్టీ జాబితాలో చేరుస్తామని అన్న మాటకు కట్టుబడి అసెంబ్లీ సమావేశాల్లో ఎస్టీ బిల్లుకు మద్దతు తెలుపుతూ కేంద్రానికి బిల్లు పంపడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం బిసిలకు 2 సీట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మాధవస్వామి, వెంకటనాయుడు, బిటినాయుడు, వెంకటేశ్వర్లు, వెంకట నరసునాయుడు, మాధవస్వామి, శ్రీకాంత్‌నాయుఉడ, హరిహరనాయుడు, మధు నాయుడు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని స్వయంసహాయక సంఘాల పొదుపు మహిళ(అక్కచెల్లెమ్మ)లకు 3వ విడత వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందన్నారు. ఇందుకు గాను వారు గ్రామనాయకులు మాధవస్వామి, మాలిక్‌బాషతో కలిసి సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## ఐసీడీఎస్ పోషణ కార్యక్రమం



**పత్తికొండ, మార్చి25, ప్రభాతవార్త:** పత్తికొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో హోసూరు సెంటర్‌లో పోషణ కార్యక్రమం పత్తికొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి సావిత్రిదేవి, సూపర్‌వైజర్ విజయలక్ష్మిలు హాజరయ్యారు. హోసూరు, చెందోలి గ్రామాలలో అంగన్‌వాడీ కార్యకర్తలతో సదస్సు నిర్వహించారు. ఈ పోషణ కార్యక్రమం ఉద్దేశ్యం బాలికలకు, గర్భవతులకు పోషకాహారం అందించాలని, అంగన్‌వాడీ పిల్లలకు గ్రోత్ పెంచాలని ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ కిట్టు, బాలామృతం, గుడ్లు, పాలు అన్ని అందించాలని వారు సూచించారు. అంగన్‌వాడీ సెంటర్లు సరైన సమయానికి ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 4గంటల వరకు సెంటర్లు తెరిచి ఉంచాలని వారు సూచించారు. సెంటర్‌లో టైంటేబుల్ ప్రకారం అంగన్‌వాడీ పిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు మెనూ ప్రకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. సెంటర్లు సక్రమంగా తెరవకపోతే వారి పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నియంత్రణకు అందరు కలిసి కట్టుగా పనిచేయాలి



**నంద్యాల క్రైం, మార్చి 25, ప్రభాతవార్త:** మత్తు పదార్థాల నియంత్రణపై జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ జరిగింది. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థాల నియంత్రణకై జిల్లా కలెక్టరు అధ్యక్షతన కమిటీ ఏర్పాటుకు తీసుకోవాల్సిన జాగ్రత్లలను వివరించారు. ప్రధానంగా వ్యవసాయ, అటవీశాఖల తమ పరిధిలోని వ్యవసాయ పొలాల్లో అక్రమంగా గంజాయి సాగును సంబంధిత క్షేత్రస్థాయి అధికారులతో గుర్తించి డి అడిక్ సెంటర్‌లలో ట్రీట్‌మెంటు ఇచ్చి కౌన్సిలింగ్ ఇవ్వాలని వైద్యాధికారులను అదేశించారు. తూర్పు ఏజెన్సీ ప్రాంతాల నుంచి వచ్చే గంజాయి మరియు డ్రగ్స్‌పై నిఘా ఉంచి వాటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్‌డిపిఓలను అదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, జేసితో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ రమణ, డిఆర్వో పుల్లయ్య, డిఎంఅండ్‌హెచ్ఓ డా.వెంకటరమణ, సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ ప్రసాద్‌రావు, డిసిహెచ్ జఫరుల్లా ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాటతప్పడు...మడమ తిప్పడు



**కర్నూలు విద్య, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పడు, మడమ తిప్పడని మరోసారి నిరూపించుకున్నారని వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థానం చైర్మన్ బేతం కృష్ణుడు అన్నారు. బోయ కులస్థులను, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి శుక్రవారం అసెంబ్లీలో తీర్మాణం చేసి దానిని కేంద్రానికి పంపడం హర్షించదగ్గ విషయమన్నారు. పాదయాత్రలో వాల్మీకులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. ఈసందర భంగా ఆయన మాట్లాడుతూ బోయ కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడంతో ఇది వాల్మీకి కులస్థులకు వారి జీవితాల్లో వెలుగులు నింపే నిర్ణయమన్నారు. ఈ సాహసోపేతమైన నిర్ణయానికి బోయ కులస్థుడనైన నేను ఆనందం వ్యక తం చేస్తు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నట్లు తెలిపారు. ఈనిర్ణయంతో ముఖ్యమంత్రి బోయకులస్థుల పక్షపాతి అని నిరూపించుకున్నారని తెలిపారు. కర్నూలు జిల్లాకు చెందిన మధుసూధన్‌కు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. బోయ కులస్థులను వివిధ కార్పొరేషన్లలో చైర్మన్లుగా, మేయర్లుగా కీలకమైన స్థానాల్లో వారికి సముచిత స్థానం కల్పించారని కొనియాడారు. గత ప్రభుత్వం బోయ, వాల్మీకులను ఓటుబ్యాంకుగా మాత్రమే పరిగణించారని విమర్శించారు. కార్యక్రమంలో వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థానం పూజారులు, ఎల్లరాజు, నారాయణ, బాబు, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే రాక

**మహానంది, మార్చి 25, ప్రభాతవార్త:** మహానంది క్షేత్రానికి శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే అదివారం రానున్నారు. మహానంది క్షేత్రం నందలి పెద్ద నందివద్ద టిటిడి వారి నుంచి రూ.4.60 కోట్లతో నూతనంగా వసతి గదుల సముదాయ నిర్మాణానికి భూమిపూజ చేపట్టడానికి వస్తున్నట్లు ఆలయ చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. దేవాదాయ ధర్మదాయశాఖ కమిషనరు హరి జవహర్‌లాల్ ఈప్రారంభోత సవానికి వస్తున్నట్లు ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడి తెలిపారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అధ్యక్షతన 11.30 గంటల షాలివాహన కళ్యాణమండపం నందు గ్రామ సచివాలయ కన్వీనర్ గృహసారధులకు, వాలంటీర్లకు సమన్వయ సమావేశం నిర్వహిస్తున్నట్ల తెలిపారు. ఈకార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని మండల కన్వీనర్ తెలిపారు.

## ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో జిల్లాలోనే మొదటి స్థానం సాధించిన తిమ్మాపురం ఆదర్శ పాఠశాల



**మహానంది, మార్చి 25, ప్రభాతవార్త:** ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో జిల్లాలోనే మొదటిస్థానం ఆదర్శపాఠశాల తిమ్మాపురం మొదటిస్థానం నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌రావు తెలిపారు. 2022-23 సంవత సరానికి గాను ఫిబ్రవరి 2023లో జాతీయస్థాయిలో జరిగిన నేషనల్‌మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షల్లో తిమ్మాపురం ఆదర్శపాఠశాల నుంచి 11 మంది విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన విద్యారు థులు రానున్న నాలుగు సంవత సరాలకు ప్రతిసంవత సరం రూ.12 వేలు చొప్పున మొత్తం రూ.48 వేలు కేంద్ర ప్రభుత్వం నుంచి ఉపకార వేతనంగా అందుతుందన్నారు. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈవిజయానికి పూర్తినిబద్దతతో కృషిచేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో పీర్‌బాష, నజిమున్నిసా బేగం, సలీం అహమ్మద్ షర్మిల తదితరులు పాల్గొన్నారు.

## మహా సిమెంట్ పర్యావరణ కాలుష్య ఉల్లంఘన పై చర్యలు తీసుకుంటాం

**బనగానపల్లెరూరల్, మార్చి25, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యనకండ్ల గ్రామం వద్ద ఏర్పాటైన మహాసిమెంట్ ఫ్యాక్టరీ కారణంగా వెలువడుతున్న కాలుష్యాన్ని అరికట్టే చర్యలు తీసుకుంటామని జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ మునిప్రతాప్ శనివారం తెలిపారు. అదే విధంగా బనగానపల్లె మండలం భానుముక్కల గ్రామ పరిధిలోని జీఎంఆర్ కన్ స్ట్రక్షన్స్ మైనింగ్ లీజుకు సంబంధించి గాలి మద్దిలేటిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈఈ మునిప్రతాప్‌ను విలేకరులు మహా సిమెంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న సిమెంట్ ఫ్యాక్టరీ కారణంగా తీవ్ర కాలుష్యం ఏర్పడిందని మీడియాలో వచ్చిన వార్తలు ఆయన దృష్టికి తీసుకువెళ్లగా ఆయన పై విధంగా సమాధానం ఇచ్చారు. మహా సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించి రవాణ పరంగా జరుగుతున్న పర్యావరణ కాలుష్యాన్ని, బనగానపల్లె రైల్వేస్టేషన్ వద్ద సిమెంట్ ఫ్యాక్టరీ బొగ్గు, ప్లింట్ లోడింగ్, అన్‌లోడింగ్ కారణంగా ప్రజలకు ఎదురవుతున్న పర్యావరణ కాలుష్య ఇబ్బందులను స్థానిక మీడియాప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయం తమ దృష్టికి కూడా వచ్చిందని అందుకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్స్ తనకు అందజేయాలని విలేకరులను ఆయన కోరారు. అయితే మీడియాలో వచ్చిన వార్తలకు యాజమాన్యం ఖాతరు చేయడంలేదని ప్రజా సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లినా అందుకు తగ్గ చర్యలు తీసుకోవడంలేదని మీడియా వారు ఆయన తెలిపారు. సమస్య మీరు ఎవరి దృష్టికి తీసుకువెళ్లారో ఆ వివరాలు చెప్పడం ఈసారి జరిగే ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో తాము ఆ విషయాన్ని వారికి తెలిపి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటానని ఈఈ మునిప్రతాప్ తెలిపారు.

## చిన్నపిల్లలపై జరిగే లైంగిక దాడులను అరికట్టండి - జిల్లా ఎస్పీ




గోడపత్రికను విడుదల చేస్తున్న జిల్లా ఎస్పీ

**నంద్యాల, మార్చి 25, ప్రభాతవార్త:** చిన్న పిల్లలను తల్లిదండ్రులు వీరిపై ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండాలని పిల్లల పెంపకంలో తల్లిపాత్ర ఎక్కువగా ఉంటుందని వారిపై జరిగే లైంగిక వేదిపులను తల్లిదండ్రులకు చెపు కునే అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కోర్టు అడ్వకేట్ దీప, జిల్లా బాలికల సంరక్షణ అధికారి శారద, ఐసిపిఎస్ సిబ్బంది పద్మజ, నరసింహులు, మదర్‌సొసైటి ప్రసిడెంట్ రామరావు, బర్ సేవా సంస్థ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గుడ్‌టచ్, బా ్యడ్‌టచ్‌ల గురించి, లైంగిక వేదింపుల గురించి తల్లిదండ్రులు తెలుసుకోవాలని చిన్నారులు ఎలాంటి లైంగిక వేదిపులకు గురికాకుండా కాపాడుకోవాలని, సూచించారు. వరల్డ్ విజన్ ప్రాజెక్టు అఫీసర్ తిరుపతిరావు మాట్లాడుతూ చిన్నారుల జీవన విధానంపై ప్రతిఒక్కరు తెలుసుకోవాలని తెలిపారు. కుటుంబం పిల్లలు అనాధలైతే ప్రభుత్వం వారికి సహాయం చేస్తుందన్నారు. కోవిడ్ వల్ల అనాదలైన పిల్లలకు ప్రభుత్వం నుంచి రూ.10 లక్షలు ఆర్థికసాయం అందిందన్నారు. దిశయాప్ ఎస్ ఐ కల్పన మాట్లాడారు. వీరంతా గ్రామాల్లో ఉండే చిన్నారులపై గ్రామీణస్థాయి సిబ్బంది చిన్నారుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలనిసూచించారు. ఈసందర్భంగా గోడపత్రికను విడుదల చేశారు.

## మిక్కినేనిపల్లెలో బారీ కొండ చిలువ లభ్యం



**కోవెలకుంట్ల, మార్చి 25, ప్రభాతవార్త :** సంజామల మండల ంలోని మిక్కినేనిపల్లెలోని దర్గా వద్ద బారీ కొండ చిలువ లభ్యము అయిందని గ్రామస్తులు చెప్పారు. శనివారము ఉదయం గ్రామంలోని దర్గా వద్ద బారీ కొండ చిలువ సంచరిస్తున్నదని తెలియడముతో గ్రామస్తులు దానిని పట్టుకుని అటవీశాఖ అదికారులు సరేంద్రనాయుడు, హైమావతిలకు అప్పగించారు. వారు దానికి అడవిలోకి తీసుకునివెల్లి సురక్షితంగా వదిలి వేశారు.

## అనాద బాలుడికి ప్రదానోపాద్యాయుడు నేషనల్ మీన్సకం మెర్టి స్కాలరుషిప్



**ముక్కమల్ల(కోవెలకుంట్ల) మార్చి 25, ప్రభాతవార్త :** అయన అ పాఠశాలకు ప్రదానోపాద్యాడు అయిన సరే ఓ అనాద బాలుడికి అండగా నిలిచి తీరిక ఉంటే చాలు అనాద బాలుడికి జనరల్ నాలెర్జికి సంబందించిన వివిద రకాలు పుస్తకాలను అందించి ఏకంగా నేషనల్ మీన్సకం మెర్టి స్కాలరు షిప్ వర్తింప చేశాడు. అయన ముక్కమల్ల యుపి స్కూలుకు చెందిన ప్రదానోపాద్యాయుడు నాగరాజు. సంజామల మండలంలోని ముక్కమల్ల యుపి స్కూలుకు నాగరాజు ప్రదానోపాద్యాయుడుగా పని చేస్తున్నాడు. అయితే అదే పాఠశాల్లో 8వం తరగతి చదవుతున్న మహేష్‌బాబు అనే అనాదబాలుడు విద్యను అభ్యసిస్తున్నాడు. ఈ బాలుడికి తల్లిబాగ్యమ్మ, తండ్రి సాల్మన్‌లు మృతి చెందాడు. బందువుళ్లల్లో ఉంటు విద్యను అభ్యసిస్తుండగా ప్రదానోపాద్యాయుడు నాగరాజు అబాలుడిపై ప్రత్యేక శ్రర్ద పెట్టి విద్యలో మెటిగా కనినిస్తుండగా మహేష్‌బాబును నేషనల్ మీన్సకం మెర్టి పరీక్షకు హాజరు చేశాడు. ఈ పరిక్ష జాతీయ స్థాయిలో జరుగుతుంది. ఇందులో ఎంపిక అయితే ఇంటరు పూర్తి అయ్యేంత వరకు ప్రతి ఏడాదికి రూ 15000అందిస్తారు. అందుకే హెచ్‌యం నాగరాజు బాలుడికి పరీక్షలో విజయం సాదించడానికి అన్ని హంగులు సమకూర్చి పిబ్రవరి 5వ తేదిన జిల్లా కేంద్రమై నంద్యాలోని గురురాజా ఇంగ్లీసు మీడియం స్కూల్లో పరీక్ష వ్రాయించారు. ఇందులో అనాద బాలుడు మహేష్‌బాబు విజయం సాదించగా అతనికి ఏడాదికి రూ 15000స్కాలరు షిప్ మంజూరు అయిందని ప్రదానోపాద్యాయుడు నాగరాజు చెప్పారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయురాలు నాగశైలజ ఉన్నారు.


## జిల్లా వికలాంగ సంఘం అద్యక్షుని ఓదార్చిన యంయల్ఏ



**గుల్లదుర్తి(కోవెలకుంట్ల)మార్చి 25, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా వికలాంగు సంఘ ం అద్యక్షులు నాగార్జునరెడ్డి వైసిపి యువనాయకుడు తండ్రి రాదాకృష్ణారెడ్డి(72) మృతి యంయల్ఏ కాటసాని రామిరెడ్డి అక్కడికి చేరుకుని మృతి దేమానికి నివాల్లు అర్పించి నాగర్జునరెడ్డిని ఓదార్చారు. కోవెలకుంట్ల మండలంలో గుల్లదుర్తి గ్రామానికి చెందిన రాదాకృష్ణారెడ్డి మృతి చెందిన విషయం తెలియడము యంయల్ఏ కాటసాని రామిరెడ్డి శనివారము ఉదయం గుల్లదుర్తికి చేరుకుని పార్థివ దేహమునకు నివాల్లు అర్పించారు అనంతరము నాగర్జునరెడ్డిని ఓదార్చి అండగా ఉంటానిన అదౌర్య పడవద్దని చెప్పారు. ఈయన వెంట సిద్దరెడ్డి రాంమోహన్‌రెడ్డి రుషికేశ్వరరెడ్డి వివేకానందరెడ్డి, కర్నాటి వేణుగోపాల్‌రెడ్డి కర్నాటి రామకృష్ణారెడ్డి అరికట్ల మల్లికార్జునరెడ్డి జయవర్దరెడ్డిలు ఉన్నారు.

## మీ పని అయిపోయింది - మీ ఎంయల్‌ఎలే మీమ్ములను నమ్మ లేదు-గడ్డం

**మొన్న పట్టభద్రుల దెబ్బ-నేడు సొంత శాసన సభ్యుల మరోదెబ్బ**



**కోవెలకుంట్ల, మార్చి 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసిపి పార్టి పని ముగిసిందని మొన్న పట్టభద్రులు దెబ్బ కొట్టగా కోలుకోక మునుపే సొంత పార్టి శాసన సభ్యులు మరొక దెబ్బ వేశారని అందుకే ఇక మీ పని అయిపోయిందని తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి గడ్డంరామకృష్ణారెడ్డి అరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టి అభ్యర్థి అనురాద విజయం సాదించడముతో అయన శనివారము స్థానిక తెలుగు దేశం పార్టి కార్యాలయంలో విలేక్లతో మాట్లాడుతూ సైకో పోవాలి-సైకిల్ రావాలంటు ప్రజలు అంటున్నారని చెప్పారు. రాష్ట్రలో వైసిపి పతనము అరంభము అయిందని చెప్పారు. మీ పార్టి శాసన సభ్యులే మిమ్ములను చీకోట్టి మాకు మద్దత్తు పలికారని చెప్పారు. అందుకే మొన్న పట్టభ ద్రులు నేడు మీ సొంత ఎంయల్‌ఎలు మీ ప్రభుత్వానికి దెబ్బ కొట్టారని చెప్పారు. మీకు పాలించే సత్తా లేదని అరోపించారు. అనురాద గెలువడముతో మేము సంబరాలు చేసుకోవడము కాదు మీ పార్టి వారు లోలోపల సంబరాలు చేసుకుంటు అనందిస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా మీరు పోటీ చేయడముతో మీకు విలువలు పెరిగాయని వైసిపి నాయకులు మాతో అనందము పట్టలేక పంచుకుంటున్నారని చెప్పారు. 2019లో మీరు బైబైయ్ బాబు అన్నారు. ఇప్పుడు ప్రజలే సైకో పోవాలి, బాబు రావాలంటున్నారు అన్నారు. మా ప్రభుత్వమే ఇక్కడ బిసి జనార్ధనరెడ్డి బారీ మెజార్టితో విజయం సాదిస్తారని రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవుతాడని జోష్యము చెప్పారు. మీరు నలుగురి శాసన సభ్యులను కాదు సస్పెండు చేస్తే ప్రజలే మీమ్ములను సస్పెండు చేయబోతున్నారని ఎద్దేవ చేశారు. ఎరివేత మొదలు పెట్టితే మీ పార్టి పూర్తిగా ఖాళీ అవుతుందని అరోపించారు.